VISALAANDHRA VIJAYAWADA Phone No. 376

★ 6 పేజీలు 6 నయాపైసలు రిజిష్టర్డు నెం. A 193

700139

విశాలాంధ్ర

7 సంపుటి ● విజయవాడ బుధవారం మార్గశిరం 12-1880 [డిశంబరు 3-1958] ● సంచిక 252

ఆంధ్ర శాసనసభలో మూడుబిల్లుల ఆమోదం

హైదరాబాద్, డిశంబరు 2

ఆంధ్రశాసనసభవారు నేడు మూడు బిల్లులను ఆమోదించారు. ఇందులో మొదటిది వకదు ఈనాముల రద్దుబిల్లు, రెండవది హైదరాబాద్ కౌల్దారీపట్టి సవరణబిల్లు, మూడవది మద్రాసు శిస్తువసూళ్ళ చట్టసవరణబిల్లు. ఈ మూడుబిల్లులను ఆమోదించిన తర్వాత ఇంక చర్చనీయాంశాలు లేకపోవడంతో 50 నిమిషాలు ముందుగానే సభ వాయిదా పడింది.

అనంతపురం, చిత్తూరు జిల్లాలో బంగారు గనుల

హైదరాబాదు, డిశంబరు 2

అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో బంగారు గనులున్నట్లు బైటపడిందనీ, అక్కడ ఏమాత్రం బంగారం వెలువడేదీ నిర్ణయంగా పరిశోధనలు సాగించడానికి ప్రభుత్వం నిశ్చయించిందనీ నేడాంధ్ర శాసనసభలో శ్రీ మందపాటి నాగిరెడ్డిగారి ప్రశ్నకు జవాబుగా ముఖ్యమంత్రి తెలియజేశారు.

జిల్లా బోర్డులకు మరికొంత కాలం స్పెషల్ ఆఫీసర్ల పాలన

1959 డిసెంబరు వరకు పదవీ కాలాన్ని పొడిగిస్తూ ఆంధ్రశాసన సభలో బిల్లుఆమోదం

ఎన్నికలు జరుపకుండా ఎంతకాలం ఇలా జరుపుతారని సభ్యుల నిశిత విమర్శ

('విశాలాంధ్ర' విలేఖరి)

హైదరాబాద్, డిశంబరు 1

జిల్లాబోర్డు స్పెషల్ ఆఫీసర్ల పదవీ కాలపరిమితిని 1959 డిసెంబరువరకు పొడిగించే జిల్లాబోర్డుల చట్టం సవరణ బిల్లును నేడు ఆంధ్రశాసనసభ ఆమోదించింది.

స్థానిక సంస్థల శాఖా మంత్రి శ్రీ సంజీవయ్య ఈ బిల్లును ప్రవేశపెడుతూ స్థానికసంస్థలను పునర్విభజించే విషయమై ప్రభుత్వం ఆలోచిస్తోందనీ, వీటిస్థానే బ్లాకు పంచాయతీలను, జిల్లా పరిషత్తులను ఏర్పరచదలచామని అన్నారు.

శ్రీ కల్లూరి విశ్వేశ్వరరావుగారు చర్చను ప్రారంభిస్తూ స్పెషల్ ఆఫీసర్ల పాలనలో బోర్డుల పరిస్థితి అధోగతిపాలైందని అన్నారు. విద్యా సౌకర్యాలు ఏమీ పెరుగలేదనీ, రాజకీయ కారణాలచే ఉపాధ్యాయుల బదిలీలు ఎక్కువైపోతున్నాయని విమర్శించారు. [illegible] ఉండటం లేదన్నారు. ప్రతి జిల్లాబోర్డుకు సలహా సంఘాలను ఏర్పరుస్తామన్న ప్రభుత్వ వాగ్దానం ఏమైందని ప్రశ్నించారు.

శ్రీ చంగల్వరాయ నాయుడు (కాం) వ్యంగ్యంగా మాట్లాడుతూ వచ్చే జనరల్ ఎన్నికల వరకూ జిల్లా బోర్డుల కాలపరిమితి పొడిగిస్తూ ఎందుకు బిల్లు ప్రవేశపెట్టరాదని అడిగారు.

శ్రీ జి. నరసింహమూర్తి (సోషలిస్టు) మాట్లాడుతూ తూర్పుగోదావరిలో అర్హత గల్గిన 250 మంది ఉపాధ్యాయులను తొలగించి వేరే యితరులను నియమించినందుకు నిశితంగా విమర్శించారు. ప్రత్యేకోద్యోగులను, అనధికారుల సంఘాన్ని నియమించాలన్నారు.

శ్రీ బి. వి. శివయ్య (కాం) మాట్లాడుతూ జిల్లాబోర్డుపరిపాలనలో ప్రజా ప్రతినిధులకు ఏదోవిధంగా స్థానం ఉండాలని అన్నారు. జిల్లా పరిషత్తులు ఎప్పుడు ఏర్పడతాయో ఎవరికీ తెలియకుండా ఉందన్నారు.

శ్రీ ఎ బి నాగేశ్వరరావు (క) మాట్లాడుతూ "స్పెషల్ ఆఫీసర్ల పాలనలో బోర్డులస్థితి అధ్వాన్నమైందన్న విషయం అందరూ అంగీకరిస్తూనే ఉన్నారనీ, 1959 ఏప్రిల్ కి పూర్వమే జిల్లాబోర్డు ఎన్నికలు జరిపించాలనీ అన్నారు.

శ్రీ పాతిలాల గోపాలకృష్ణయ్య (స్వ) మాట్లాడుతూ స్పెషల్ ఆఫీసర్లు కిరీటంలేని రాజులుగా వున్నారనీ, వారు రాజకీయ జవాబుదారీగా ఉండడంలేదనీ, పరిపాలనా వికేంద్రీకరణానీ, బ్లాక్ వికాసంగాని ఇష్టపడంలేదన్నారు.

శ్రీ బస్సారెడ్డి శంకరయ్య (కమ్యూ) మాట్లాడుతూ సంవత్సరం, సంవత్సరం జిల్లాబోర్డు ఎన్నికలను వాయిదావేస్తూ వచ్చినందుకు విమర్శించారు. కాంగ్రెస్ సభ్యులుకూడా ఈ స్పెషల్ ఆఫీసర్ల పరిపాలనను నిరసించారని కాని ప్రభుత్వం తన విధానాన్ని వదలలేదన్నారు. ఇంకా అన్ని పంచాయతీ సమితులు అన్ని జిల్లాల్లోనూ ఏర్పడలేదు ఇందుకు చాలా వ్యవధి ఉంది కనుక తొలిగా ఎన్నికలు జరపాలన్నారు.

చర్చకు శ్రీ సంజీవయ్య మంత్రి

(మిగతా 6వ పేజీలో)

ఆంధ్రలో యథేచ్ఛగా సాగుతున్న హత్యాలు

సంజీవరెడ్డి మంత్రివర్గంపై చెన్నారెడ్డివర్గం విమర్శ

హైద్రాబాద్, డిశంబరు 1

సంజీవరెడ్డి ప్రభుత్వ హయాంలో హత్యలు యథేచ్ఛగా సాగుతున్నవనీ, పోలీసు, న్యాయశాఖలలో ప్రభుత్వ ప్రమేయం పెరిగిపోయినదనీ, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం మృగ్యమై పోయినదనీ విమర్శిస్తూ ఈమధ్య హైద్రాబాద్ లో సమావేశమైన చెన్నారెడ్డి వర్గంవారు తీర్మానించారు.

(ఈ తీర్మానానికి సంబంధించిన కొంత సమాచారాన్ని ఇదివరకే ప్రకటించాం. ఇప్పుడు ఆతీర్మానంలోని మరికొన్ని ముఖ్య భాగాలను ప్రచురిస్తున్నాం-సం)

ప్రాంతీయ తత్వాలను ప్రకోపింపచేయడానికి అనువుగా పరిపాలన సాగుతున్నది. వివిధప్రాంతాల అవసరాలను గమనించడంలేదు. కొందరు ఉద్యోగులపై కక్షలూని వారిని బదిలీలు చేయడంతో పరిస్థితి మరింత చెడింది. ఉద్యోగులలో అసంతృప్తి పెరిగింది. గ్రామఉద్యోగుల విజ్ఞప్తులుకూడా అపరిష్కృతంగానే ఉండిపోతున్నాయి. అక్రమాలను ప్రభుత్వదృష్టికి తెచ్చినా చర్య తీసుకొనడంలేదు.

తెలంగాణాలో పూర్వపుహైదరాబాదు ప్రభుత్వంచేసిన భూసంస్కరణలను అమలు చేయకపోవడం చాలా చిక్కులు కల్పించింది. ఆ సంస్కరణలు సరిగా అమలు జరుగుతున్నవో లేదో కూడా చూసుకొనకుండా, కౌలు సంస్కరణల బిల్లును ప్రచురించారు. వానిఫలితం వెనుక సాధించదలపెట్టిన ఫలితాలను తారుమారు చేయడమే పైగా ఈ సంస్కరణల బిల్లును తేల్చకుండా ఉంచి వేశారు. ఈ బిల్లువలన భూస్వాములకూ, రైతులకూడా అయోమయస్థితి కలిగింది.

(మిగతా 6వ పేజీలో)

అనేక దేశాల్లో క్విట్ ఆఫ్రికా దినం

కైరో, డిశంబరు 1

కైరోలో ఆసియా-ఆఫ్రికా సంఘీభావ మహాసభ యిచ్చిన పిలుపునందుకొని ఆఫ్రికాఖండంలోని వివిధ వలసప్రాంతాలలోని లక్షలాదిప్రజలు "క్విట్ ఆఫ్రికా" (సామ్రాజ్యవాదులారా, ఆఫ్రికా విడచిపొండి) దినాన్ని దిగ్విజయంగాజరిపారు. ఈ వార్తను సంఘీభావ సమితి కేంద్ర కార్యవర్గంవారు ప్రకటించారు.

కైరోలోని ఈ సమితి కార్యవర్గం వలస దాస్యం ఎక్కడున్నాసరే దాన్ని తుదముట్టించి ప్రజల్ని బంధవిముక్తులు చేయాలన్న ఆఫ్రికా ప్రజల కోర్కెను చాటేదిగా "క్విట్ ఆఫ్రికా" దినాన్ని జరుపవలసిందిగా పిలుపునిచ్చింది.

అనేక ఆఫ్రికాదేశాలలో సంఘీభావ సంఘాలు ఏర్పడ్డాయి. ఇవి ఆయా ప్రాంతాలలో ప్రదర్శనలు, బహిరంగసభలు ఏర్పాటు చేసి, వలస వ్యతిరేక నినాదాలతో ప్రజల్ని పెద్ద ఎత్తున సమీకరించాయని కేంద్ర కార్యవర్గ ప్రకటనలో వుంది.

కైరోలోని ఈజిప్షియన్ సంఘీభావ సంఘం ఓ బహిరంగసభ ఏర్పాటుచేసింది. ఈ సభలో ఈజిప్ట్ మంత్రులు, రాజకీయ నాయకులు, ఆఫ్రికా జాతీయోద్యమానికి చెందిన రాజకీయ కార్యకర్తలు ఉపన్యసించారు.

సభలో ఐక్య అరబ్ రిపబ్లిక్ విద్యామంత్రి కమాల్ ఎల్డిన్ హుస్సేన్ ప్రసంగించారు. విదేశీ దాస్యాన్ని ఎదిరించడంలోను, స్వాతంత్ర్య విధానాల్ని [illegible] ఆఫ్రికా యువకులంతా భారతదేశ అనుభవాల్ని పునికి పుచ్చుకోవాలని చెప్పారు.

జాగృతి పొందిన ఆఫ్రికాలోని కోట్లాది ప్రజలు స్వాతంత్ర్యసాధనకై నడుం బిగించారు. ఆఫ్రికా జాతీయోద్యమం పురోగమిస్తోంది. దాని అనివార్య విజయాలను ఎదురొడ్డే శక్తి ఏదీ లేదుఅని హుస్సేన్ అన్నారు.

వి. బి. రాజుగారి ఎన్నిక రద్దు సమస్య

హైకోర్టు స్టే ఆర్డరుపొడిగింపు

హైదరాబాద్, డిశంబరు 1

ప్రణాళికా మంత్రి శ్రీ వల్లూరి బసవరాజుగారి ఎన్నిక చెల్లనేరదని ఎన్నికల న్యాయస్థానం ఇచ్చినతీర్పుపై హైకోర్టువారు జారీచేసిన తాత్కాలిక స్టే ఆర్డరును ఇప్పుడు శాశ్వత స్టే ఆర్డరు చేశారు. ఈయన హైకోర్టుకు పెట్టుకొన్న అప్పీలు ఫిబ్రవరి మొదటి వారంలో విచారణకు వస్తుంది. ఆ విచారణ తేలేవరకు ఈ స్టే ఆర్డరు అమల్లో వుంటుంది.



హైదరాబాద్, తెలంగాణాకు: నవయుగ ఫిలింస్, సికింద్రాబాద్

మధిర కమ్యూనిస్టు నాయకుని హత్య

సత్యనారాయణపురంవద్ద కాంగ్రెసుగూండాలఘాతుకం

మధిర, డిశంబరు 1

ఖమ్మంజిల్లా మధిర తాలూకా కమ్యూనిస్టు నాయకుడు శ్రీ నున్నా వెంకటనర్సయ్యగారిని నిన్నసాయంత్రం ఎర్రుపాలెంకు ఎనిమిదిమైళ్ళ దూరంలో వున్న సత్యనారాయణపురం వద్ద మధిర కాంగ్రెసు గూండాలు దారుణంగా హత్యచేశారు.

మరొక కమ్యూనిస్టు కార్యకర్త శ్రీ బూసిపల్లి వాలిరెడ్డిగారిని కూడా తీవ్రంగా గాయపరచారు. ఆయన పరిస్థితి ప్రమాదకరంగా వున్నందున మధిర ఆసుపత్రిలో చేర్చారు.

వెంకటాపురం నివాసి శ్రీయుతులు నున్నా వెంకటనర్సయ్య, బూసిపల్లి వాలిరెడ్డి, భారరాజు చినచంద్రయ్య గార్లు ముగ్గురూ కౌలుదార్ల బకాయిలు మున్నగు సమస్యల విషయమై సత్యనారాయణపురంలోనున్న మధిర [illegible] కలుసుకోవాలని [illegible] నుండి కొల్లుమాదిగా మధ్యలో చిట్టడవి ప్రక్కన మధిర కాంగ్రెసు ఎర్రా సత్యం, గుదే నరసింహారావు మరిముగ్గురు దారికాచి బాకులతో దాడి చేశారు. అక్కడే శ్రీ వెంకటనర్సయ్య హత్య చేయబడ్డారు.

వాలిరెడ్డి బాకుపోట్లతో పడిపోయారు. ఆదృశ్యాన్ని చూసి చంద్రయ్య కేకలువేస్తూ భయపడి పారిపోయారు. వాలిరెడ్డి మధిర ఆసుపత్రిలో చేర్చబడ్డారు. ఆయన పరిస్థితి ప్రమాదకరంగావున్నది. దాడికి గురైన ఇద్దరు కమ్యూనిస్టులూ, హత్యచేయబడిన వెంకటనర్సయ్యగారూ తాలూకాకమ్యూనిస్టు సమితి సభ్యులు.

దాడిచేసిన ఎర్రా సత్యం, గుదే నరసింహారావు అనే వారిద్దరూ జమలాపురానికి చెందిన [illegible] అప్పారావు అను భూస్వామి భూములపై ఆజమాయిషీ చేస్తూ కౌలుదారులను ఆ భూముల నుండి వెళ్ళగొట్టడానికి తీవ్రమైన ప్రయత్నం చేస్తున్నారు. పై కమ్యూనిస్టు నాయకులు కౌలుదార్లకు అండగా వుండి పని చేస్తున్నందున [illegible] ఉద్దేశంతో కుట్రచేసి యీ హత్యకు పూనుకొన్నట్లు తెలుస్తూవున్నది.

మధిరలో కమ్యూనిస్టు పార్టీపై గత రెండు మూడు మాసాలనుంచి మామూలుగా జరిగిన దాడులకు రౌడీ చర్యలకూ ఎర్రా సత్యం, నరసింహారావులు కాంగ్రెసు నాయకులుగా వుంటూ ప్రోత్సాహం చేశారు. (వి. వి).

అణ్వాస్త్ర శక్తితో నడిచే బాంబర్ విమానం

రష్యా సాధించిన మరో విజయం

వాషింగ్టన్, డిశంబరు 1

అణుశక్తితో నడిచే బ్రహ్మాండమైన ఒక బాంబర్ విమానాన్ని సోవియట్ యూనియన్ కనిపెట్టింది.

ఈ బాంబర్ 195 అడుగుల పొడవు, దీనికి 78 అడుగుల వెడల్పు గల రెక్కలు వున్నాయని అమెరికా వైమానిక శాఖకు చెందిన అధికార పత్రిక "ఏవియేషన్ వీక్" వ్రాసింది. ఈ నూతన బాంబర్ విమానం గత రెండు నెలలుగా మాస్కో ప్రాంతంలో ప్రయోగపద్ధతిపై ఎగురుతోందని ఆ పత్రిక వ్రాసింది.

ఈ విమానంలో అణుశక్తిని ఉత్పత్తిచేసే రెండు కర్మాగారాల్ని అమర్చారు. ఇవిగాక పరీక్ష సమయంలో రక్షణకోసమని మామూలుగా వుండే టర్బో జెట్స్ కూడా అమర్చారు.

ఇది బాగా ఉపయోగంలోకి రావాలంటే దాదాపు 18 మాసాలు గాని లేదా రెండు సంవత్సరాలవరకు పట్టవచ్చు. ఇదిగాక సమీపభవిష్యత్తులోనే ఎక్కడా ఆగకుండా మొత్తం ప్రపంచాన్నంతటినీ చుట్టివచ్చే పద్ధతికూడా కనిపెట్టే అవకాశం లేకపోలేదని కూడా ఆ పత్రిక వ్రాసింది.

రష్యన్లు సాధించిన ఈ విజయం యిటువంటి బాంబర్ని తయారుచేసే ప్రయత్నంలోవున్న అమెరికన్లకు పెద్ద '[illegible]' తగిలినట్లయింది అని కూడా ఆ పత్రిక వ్రాసింది. 'సాంకేతికాభివృద్ధిలో రష్యన్లు మరో సారి మమ్మల్ని చిత్తుచేశారని' ఆ పత్రిక వ్రాయుచుంది.

సూడాన్ తో నవచైనా దౌత్య సంబంధాలు

పెకింగ్, డిశంబరు 1

నూతన సూడాన్ ప్రభుత్వంతో దౌత్యసంబంధాలను ఏర్పరచుకోవడానికి నవచైనా ప్రజా రిపబ్లిక్ ప్రభుత్వం నిశ్చయించిందని నవచైనా వార్తాసంస్థ నేడు ప్రకటించింది. సూడాన్ ప్రభుత్వానికి పంపిన లేఖలో చైనా విదేశాంగమంత్రి చెన్ యీ ఈ విషయాన్ని తెలిపారు.

రష్యా సాయానికి సూడాన్ సంసిద్ధత

నూతన ప్రభుత్వ పరిశీలన

కైరో, డిశంబరు 1

అమెరికానుండి ఏ విధంగా సాయం తీసుకుంటున్నామో, అదే విధంగా సోవియట్ యూనియన్ నుండి కూడా సాయం తీసుకోడానికి సూడాన్ ప్రభుత్వం సిద్ధంగా వుందని సూడాన్ సమాచారశాఖా మంత్రి మేజర్ జనరల్ మహమ్మద్ తాలత్ ఫారిద్ ఒక ప్రకటన చేశారు. ఈ వార్తను పశ్చిమజర్మనీ వార్తాసంస్థ ప్రకటించింది.

గత సూడాన్ ప్రభుత్వానికి లోగడ సోవియట్ అందిస్తానన్న సహాయాన్ని గూర్చి నూతన ప్రభుత్వం పరిశీలిస్తోందని ఆ వార్తాసంస్థ తెలిపింది.

విశాలాంధ్ర

బుధవారం 3-12-58
శకమాన మార్గశిరం 12-1880

అధికార దుర్వినియోగం

ఆంధ్రలోని కాంగ్రెసు మంత్రివర్గం ఏదో ఒక సాకుతో ప్రజాస్వామ్య పరిపాలనా సూత్రాలన్నీ, సంప్రదాయాలను ఒక్కొక్కటిగా రద్దుచేయుటమే పనిగా పెట్టుకున్నది. విశ్వవిద్యాలయాల్లో ఉపాధ్యక్షుని ఎన్నిక పద్ధతిని రద్దుచేసి నామినేషన్ పద్ధతి ప్రవేశ పెట్టి శాసనసభ ఆమోద ముద్ర పొందింది. ఇది జరిగిన కొద్ది రోజులలోనే జిల్లా బోర్డు స్పెషలాఫీసర్ల కాలపరిమితిని 1959 డిసెంబరు వరకు పొడిగిస్తూ మరొక బిల్లును కూడా ప్రవేశించుకున్నది.

1949లో, అనగా దాదాపు పదిసంవత్సరాల క్రితం ఆంధ్రలో జిల్లా బోర్డులకు ఎన్నికలు జరిగాయి. వాటి కాలపరిమితి 1952తో తీరిపోయింది. అప్పుడే తిరిగి ఎన్నికలు జరగవలసి వుంది. కాని 1952 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ ఆంధ్రలో ఘోరపరాజయం పొందటంతో, జిల్లాబోర్డు ఎన్నికలు జరిపినా అదే ఫలితం ప్రాప్తిస్తుందని, 1952లో ఉమ్మడి మద్రాసు ప్రభుత్వం జిల్లాబోర్డు ఎన్నికలను వాయిదా వేస్తూ జిల్లా కలెక్టర్లనే స్పెషల్ ఆఫీసర్లుగా వుండాలని శాసనం చేసింది. పార్టీ ప్రయోజనాలకై ప్రజాస్వామ్య సూత్రాలన్నీ బలి చేయడం ఆనాడే ప్రారంభమైంది.

ఆనిమ్మట కాలంలో అనేక మార్పులు జరిగాయి. 1953లో ఆంధ్రరాష్ట్రం, 1956 లో విశాలాంధ్ర ఏర్పడ్డాయి. 1955 జనరల్ ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ మెజారిటీనికూడా సంపాదించింది. కాని జిల్లాబోర్డు ఎన్నికలను జరిపే ధైర్యం మాత్రం కాంగ్రెసు ప్రభుత్వానికి లేకపోయింది. ఏదో ఒక సాకుతో స్పెషల్ ఆఫీసర్ల కాలపరిమితిని పొడిగిస్తూ వచ్చింది. 1953 తర్వాత స్పెషలాఫీసర్లకు ప్రాణప్రతిష్ఠ చేయుటం ఇది ఏడవ సారి.

ఈ లోగా బల్వంతరాయ్ మెహతా కమిటీ సూచనలు వచ్చాయి. జిల్లాబోర్డులను రద్దుచేసి, జిల్లాపరిషత్తులను ఏర్పరచాలని, తాలూకా పంచాయితీ సమితులనుండి ఎన్నిక జరగాలని మెహతాకమిటీ సూచించింది. సమూహ విస్తరణ కేంద్రాల ప్రాతిపదికపై బ్లాకు పంచాయితీలు నిర్మించబడాలని కూడా అన్నది. ఆంధ్రప్రభుత్వం ఈ సూచనలను ఆమోదించి జిల్లా కొక బ్లాకు పంచాయితీని ఏర్పరచిందికూడా. కాని బ్లాకు పంచాయితీలకు సభ్యులను నామినేట్ చేసినపుడు ప్రతిపక్షాల వారికి తగు ప్రాతినిధ్యం ఇవ్వక తమ గ్రూపుకు చెందినవారితోనే ప్రభుత్వం ఆ పంచాయితీలను నింపింది.

ఈ తతంగమంతా గమనించినపుడు, జిల్లాబోర్డులను రద్దు చేయుటంలోను, స్పెషలాఫీసర్ల పదవిని పొడిగించుటలోను, ఇటీవల బ్లాకు పంచాయితీల నేర్పరచుటలోను ఆంధ్ర ప్రభుత్వానికొక 'పరమార్థ' మున్నట్లు స్పష్టమౌతున్నది. తమ గ్రూపు వ్యక్తులతోను, అధికారులతోను స్థానిక పరిపాలనా సంస్థలను నింపటమే ఆ 'పరమార్థం'

కనుకనే ఆంధ్ర శాసనసభలో స్పెషలాఫీసర్ల పదవీ పరిమితి బిల్లుపై చర్చ జరిగినపుడు ప్రతిపక్షాల సభ్యులు మాత్రమే గాక, పెక్కుమంది కాంగ్రెసుసభ్యులు కూడా ఈ బిల్లుకు వ్యతిరేకత వెల్లడించారు. ప్రతి ఏటా ఇలా పొడిగించేబదులు 1962 ఎన్నికల వరకు స్పెషలాఫీసర్ల పదవిని పొడిగిస్తూ బిల్లు ప్రవేశపెట్టరాదా అని ఒక కాంగ్రెసు సభ్యుడే వ్యాఖ్యానించాడు. మంత్రివర్గ విధానాల పట్ల కాంగ్రెసు వాదులలో సైతం ఎంతటి వ్యతిరేకత ఏర్పడుతున్నదో ఇది తెలియజేస్తున్నది.

జిల్లా పంచాయితీ సమితులను ఏర్పాటుచేస్తూ ఈ సమావేశంలోనే ఒక బిల్లు ప్రవేశ పెడతామని మంత్రి సంజీవయ్యగారొక ప్రకటన చేశారు. ఆ పిమ్మట ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, బిల్లునైతే ప్రవేశ పెడతాం గాని, దానిని సెలెక్టు కమిటీకి పంపడం, ఆకమిటీనుండి అది బైటికి రావటం ఎంత కాలం పడుతుందో చెప్పలేమన్నారు. మార్చిలో జరిగే బడ్జెటు సమావేశంలో ఈ బిల్లును చర్చించలేమని, మహా అయితే, 1959 జూన్ సమావేశంలో చర్చించ గలుగుతామేమోనని దాటవేశారు. ఈ అన్ని కారణాల వలన స్పెషలాఫీసర్ల పదవీపరిమితి మరొక సంవత్సరంపాటు అనగా 1959 డిసెంబరు వరకు పొడిగిస్తున్నామన్నారు.

జిల్లాబోర్డులను రద్దుచేయటంలోను, స్పెషలాఫీసర్ల పదవీ పరిమితి పొడిగించటంలోనూ మంత్రివర్గానికి గల శ్రద్ధ జిల్లా పంచాయితీసమితులను ఏర్పరచటంలో లేదని సుస్పష్టం. సెలెక్టుకమిటీ దశలో నెలలు, సంవత్సరాలు గడుపుతున్న ఇతర బిల్లుల పరిస్థితి గమనించినపుడు, జిల్లా పంచాయితీ సమితుల బిల్లు ఎప్పటికి శాసనమౌతుందో ఎవరూ చెప్పలేరు.

ప్రజాస్వామ్య సంప్రదాయాలను, యంత్రాంగాన్ని పెట్టుపెట్టుగా గొంతు నులిమి, రద్దుచేసే ఆంధ్రమంత్రివర్గ ధోరణికిది పరాకాష్ఠ.

ప్రజాస్వామ్యంగురించి పదే పదే ప్రసంగాలుచేసే కాంగ్రెసు మంత్రుల ఆచరణ ఇలాఉండగా ప్రజాస్వామ్యవ్యవస్థలో నమ్మకం లేదని ఆరోపించబడే కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గం ఏం చేస్తున్నదో గమనించటం అవసరం.

పరిపాలనా యంత్రాంగాన్ని వికేంద్రీకరించి పంచాయితీలకు విస్తృతాధికారాల నిచ్చే పరిపాలనా సంస్కరణల సంఘ నివేదికను కేరళకమ్యూనిస్టు ప్రభుత్వం ఆమోదించి, శాసనసభలో చర్చకుకూడా ప్రవేశపెట్టింది. పంచాయితీలకు రెవిన్యూ అధికారాలనిచ్చే ఈ సంస్కరణల పథకం జరగడంలో కొన్ని ప్రమాదాలున్నప్పటికీ, వాటిని ధైర్యంగా ఎదుర్కొని ముందుకు సాగడానికే తమ ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ శాసనసభలో ప్రకటించారు.

ప్రజాస్వామ్య విధానంలోని అంతర్యాన్ని గ్రహించి, ఆత్మ విశ్వాసంతో, సాహసంతో ప్రజలకు స్థానిక పరిపాలనాధికారాలను దఖలు పరచేందుకు కేరళ కమ్యూనిస్టు మంత్రివర్గం పూనుకున్నది. తమ పార్టీ ప్రాబల్యం, అందులోను అధికార కాంగ్రెసు గ్రూపు ప్రాబల్యం ఎలా కాపాడుకుందామా అనే ఆతృతయంతో ప్రజాస్వామ్య సంప్రదాయాలనే నేలమట్టం చేస్తున్నది ఆంధ్ర కాంగ్రెసు మంత్రివర్గం. ఒకటి పురోగమన ధోరణికి చిహ్నమైతే రెండవది తిరోగమన ధోరణికి తార్కాణం.

ఒకే భారత రాజ్యాంగం క్రింద పనిచేస్తున్న రెండుమంత్రి వర్గాలు, ప్రజాస్వామ్య సంప్రదాయాలపట్ల ఎట్టి వైఖరులను ప్రకటిస్తున్నారో, ఇందులో ఏది సరియైనదో, ప్రజలందరూ విచక్షణా పూర్వకంగా గమనించగలరని ఆశిస్తున్నాం.

మధిర హత్య

మధిర సమీపంలో కాంగ్రెసు పేరిట చలామణీ అవుతున్న గూండాలచే ఒక కమ్యూనిస్టు నాయకుడు నవంబరు 30వ తేదీన దారుణంగా హత్య చేయబడ్డాడు. గతరెండు మూడు మాసాలనుంచీ మధిర పట్టణంలో విచ్చలవిడిగా సాగుతున్న కాంగ్రెసు గూండాల దుండగాలకు యిది పరాకాష్ట.

సెప్టెంబరు 7వ తేదీన కొత్తగా ఏర్పడిన యువజన సంఘకార్యకర్తలపై ఆనెల21వ తేదీన కాంగ్రెసు గూండాలు దాడిచేసి, కొట్టి, వారి వృత్తి పరికరాలను ధ్వంసం చేశారు. నవంబరు 7వ తేదీన కమ్యూనిస్టుపార్టీ ఆధ్వర్యాన గొప్ప బహిరంగసభ జరుగుతుండగా వచ్చే పోయేవారిని చాటుమాటుగా కొట్టారు. రైతు సంఘ నాయకుడు శ్రీ వెంకటపతిగారి యిల్లు తగలబెట్టారు. మళ్ళీ నవంబరు 26వ తేదీన యువజనసంఘ కార్యకర్తలను నడివీధిలో పట్టుకొని కొట్టారు.

ఈ దారుణమైన ఘటనలన్నింటికి కాంగ్రెసునాయకులు, కాంగ్రెసుప్రభుత్వమూ బాధ్యత వహించవలసి వున్నది. రౌడీ చర్యలు విచ్చలవిడిగా కొనసాగిస్తున్న స్థానిక కాంగ్రెసు కార్యకర్తలను వీరు మందలించకపోగా ప్రోత్సహిస్తూ వచ్చారు. జిల్లా కాంగ్రెసు కార్యదర్శి శ్రీ శీలం సిద్దారెడ్డి నవంబరు 7, 26 తేదీల్లో జరిగిన ఘటనలకు ముందు మధిరవచ్చి మకాం వేసి గూండాలను రెచ్చగొట్టారు. ఇన్ని ఘటనలు జరుగుతున్నా వీటిని అపటానికి పోలీసు శాఖ ఎటువంటి తీవ్ర చర్యలూ తీసుకోలేదు. మంత్రివర్గంనుంచి అటువంటి హెచ్చరికయినా చేయబడ లేదు. పైగా జిల్లా కాంగ్రెసు కార్యదర్శి మంత్రులను, పై అధికారులను కలుసుకొని పోలీసులు ఏ చర్యా తీసుకోకుండావుండేందుకు కృషి చేసినట్లుకూడా తెలియవస్తోంది.

కాంగ్రెసువాదుల్లో మూర్తీభవించిన ప్రజాస్వామిక వ్యతిరేక నిరంకుశ భావాలకు మధిర ఘటనలు తార్కాణం. చాలా కాలంగా మధిర పట్టణంలో మరే రాజకీయ పార్టీకి, ప్రజా సంఘ కార్యకలాపాలకూ అవకాశంలేకుండా స్వంత జమీగా కాంగ్రెసు నాయకులు ఆకట్టు కుంటూ వచ్చారు. ఆకట్టకి బ్రద్దలైంది. సెప్టెంబరు 7వ తేదీ యువజనసంఘం ఏర్పడటాన్ని, కమ్యూనిస్టుపార్టీ నవంబరు 7వ తేదీన గొప్పబహిరంగసభ ఏర్పాటుచేసి కార్యకలాపాలను కొనసాగించడాన్ని సహించలేక కాంగ్రెసు నాయకులు యీ హింసాకృత్యాలకు గృహదహనాలకు ప్రోత్సాహమిచ్చారు. పోగా, ప్రభుత్వం పార్టీ పక్షపాతబుద్ధితో సకాలంలో తగిన చర్యలు తీసుకోలేదు.

ఇప్పుడు హత్యకు గురియైనవారు ఒక భూస్వామి తన స్వార్థప్రయోజనాల కోసం ఏజంటుగిరి పుచ్చుకొని కౌలుదార్లను భూములనుండి వెళ్ళగొట్టడానికి పూనుకున్నవారు. మధిరలో కాంగ్రెసువాదులు, భూస్వాముల ఏజెంట్లనూ, రౌడీలనూ కాంగ్రెసులో చేర్చి కాంగ్రెసునాయకులు అహింసా వ్రతులమనీ, ప్రజాస్వామిక వాదులమనీ వూరేగడం గర్హించదగినది.

ప్రభుత్వం ఇప్పటికైనా ఈ గూండాలను, హంతకులనూ అరెస్టుచేసి తీవ్రమైన చర్యలు తీసుకుంటుందని ఆశిస్తున్నాం.

వివియన్ బోసు విచారణ విశేషాలు :

ముంద్రా కుంభకోణంలో కాంగ్రెసునాయకులపాత్ర

కాంగ్రెసుపార్టీకి ముంద్రాచే రెండు లక్షలు విరాళం

['విశాలాంధ్ర' విలేఖరి]

న్యూఢిల్లీ, డిశంబరు 1

కాంగ్రెసు నాయకులు కొందరికి ముంద్రా కుంభకోణంలో ప్రత్యక్షపాత్ర కలదని చెప్పటానికి కొన్ని ఆధారాలు యిప్పుడు బయటపడుతున్నాయి. ఈ కుంభకోణం గురించి దర్యాప్తు జరిపిన వివియన్ బోసు కమిటీ తన నివేదికలో ఇలాంటి విషయాన్ని సూచన ప్రాయంగా పేర్కొన్నట్లు విశ్వసనీయంగా తెలుస్తోంది.

వివియన్ బోసు కమిటీ నివేదికను ప్రకటించటానికి ప్రభుత్వం తటపటాయిస్తున్నది కూడా పై కారణంవల్లనే అని ఢిల్లీలో అభిజ్ఞవర్గాలవారు అంటున్నారు.

ప్రస్తుతం ఆర్థికమంత్రి, యింతకు పూర్వం పరిశ్రమల మంత్రి అయిన శ్రీ మొరార్జీదేశాయిగారికి ఈ కుంభకోణంలో ముఖ్యమైన పాత్ర కలదని చూపటానికి తగిన ఆధారాలు, సాక్ష్యాలు లభిస్తున్నాయి.

వివియన్ బోసు కమిటీ తన నివేదికలో ప్రధానమైన అయిదు అంశాలను పేర్కొన్నది.

ఆ అయిదు అంశాలు యివి:

1. బోసు కమిటీ విచారించిన వ్యక్తులు తమ సాక్ష్యాలలో అనేక విషయాలను వెల్లడించకుండా కప్పిపుచ్చారు.

2. కాంగ్రెసు సంస్థకు ముంద్రా యిచ్చిన విరాళాలకు ప్రతిఫలంగా జీవిత భీమా కార్పొరేషన్ నిధులను ముంద్రా కంపెనీలకు [illegible] ప్రజా సొమ్మును [illegible] వినియోగించినట్లు కనిపిస్తున్నది

3. ఈ కుంభకోణంలో ప్రధాన సూత్రధారి హెచ్. ఎమ్. పటేల్ అని చెప్పవచ్చును.

4. శ్రీ టి. టి. కృష్ణమాచారిగారికి ఈ కుంభకోణం గురించి ఎంతో కొంత ముందుగానే తెలుసు. అయినప్పటికీ, ఆయన తగు విధంగా నిర్వహణలో తగినంత శ్రద్ధ వహించలేదు.

5. ఉన్నత పదవులలో వున్న వ్యక్తులు తమ సాక్ష్యాలలో యదార్థ విషయాలన్నింటినీ వెలిబుచ్చటానికి వెనుకాడారు.

కాంగ్రెసుపార్టీకి తాను విరాళం యిచ్చినట్లు శ్రీ ముంద్రా తన సాక్ష్యంలో చెప్పారు. ఉత్తరప్రదేశ్ కాంగ్రెసుకు లక్ష రూపాయలు, అఖిలభారత కాంగ్రెసు సంఘానికి మరొక లక్ష రూపాయలు జనరల్ ఎన్నికలకు ముందు తాను విరాళంగా యిచ్చానని ఆయన చెప్పుకొన్నారు. ఢిల్లీలో ముంద్రా ప్రతినిధియైన శ్రీ సోధాని యిచ్చిన సాక్ష్యంలో మరికొన్ని కొత్త విశేషాలు వెల్లడించారు.

కేంద్ర పరిశ్రమలమంత్రి మొరార్జీ దేశాయితోనూ, పరిశ్రమల సహాయమంత్రి శ్రీ మనూభాయ్ షాతోనూ [illegible] చర్చలు జరిపానని ఆయన తన సాక్ష్యంలో వెల్లడించారు.

బ్రిటిషు ఇండియా కార్పొరేషన్ ప్రతినిధియైన పోలక్ యిచ్చిన సాక్ష్యంలో శ్రీ మొరార్జీదేశాయ్ తమకు ముంద్రాకు అన్ని విధాలా సహాయం చేస్తానని వాగ్దానం చేసినట్లు చెప్పారు.

ముంద్రాకంపెనీలలో ఒక పైసా [illegible] బ్రిటిషు ఇండియా కార్పొరేషను మూసివేయవలసిన పరిస్థితి ఏర్పడటం, ఆ కంపెనీని మూతపడకుండా రక్షించే నిమిత్తం అధికసంఖ్యలో షేర్లు [illegible] కాంగ్రెసు ప్రభుత్వం ముంద్రాకు [illegible], అందుకే ముంద్రా కంపెనీలకు [illegible] వివియన్ బోసుకమిటీ అభిప్రాయపడినట్లు తెలుస్తోంది.

[illegible] శ్రీ టి.టి.కృష్ణమాచారిగారికి 1957 [illegible] తెలుసు.

స్టేటు బ్యాంకుగానీ, జాతీయ పరిశ్రమల అభివృద్ధి కార్పొరేషన్ గానీ ముంద్రా కంపెనీలకు అప్పులు ఇవ్వటానికి నిరాకరించాయి. దానితో, జీవితభీమా కార్పొరేషన్ చేత ముంద్రా కంపెనీల షేర్లను కొనిపించటం జరిగింది. దీనిలో శ్రీ హెచ్. ఎమ్. పటేల్ ప్రధానభూమిక నిర్వహించారు.

"నీకు సంబంధంలేని జీవితభీమా కార్పొరేషన్ వ్యవహారాలలో నీ వెందుకింత జోక్యం చేసుకున్నావు" అని వివియన్ బోసు కమిటీ వేసిన ప్రశ్నకు శ్రీ పటేల్ సమాధానమిస్తూ, "అది మొదటినుంచీ నాకు ఒక అలవాటుగా పరిణమించింది" అని చెప్పారు.

ముంద్రాషేర్ల కొనుగోలు విషయంలో టి టి కె చెప్పిన సాక్ష్యం గానీ, పటేల్ చెప్పిన సంగతులుగానీ ఏమాత్రం నమ్మదగినవి కావనీ, యథార్థ విషయాన్ని కప్పిపుచ్చుతున్నారని వివియన్ బోసు కమిటీ అభిప్రాయపడింది.

ముఖ్యమైన బాధ్యతలలో గలవారు యిచ్చిన సాక్ష్యాలు సూటిగా లేవనీ, స్పష్టంగా కూడా లేవనీ, అనేక విషయాన్ని కప్పిపుచ్చటానికి ప్రయత్నిస్తున్నారని, అనుమానించవలసివస్తున్నదని ఈ నివేదికలో పేర్కొన్నారు. అయితే ఒకటి మాత్రం స్పష్టం. కూలిపోతున్న ముంద్రా కంపెనీలను కాపాడటం కోసం ఈ పని సాగించారని ఈ నివేదికలో వివరించారు.

ఆర్థికమంత్రి టి. టి. కె. ప్రకటనను కూడా ఈ నివేదికలో విశదంగా విమర్శించారు. ఇందుకు ఒక ఉదాహరణ: జీవితభీమా కార్పొరేషన్ వద్దనుంచి 10 కోట్లు అప్పుగా తీసుకొమ్మని ఇండస్ట్రియల్ ఫైనాన్స్ కార్పొరేషన్ అధ్యక్షుడు శ్రీ కె. ఆర్. కె. మీనన్‌కు టి. టి. కె. సూచించారు. అంతే కాదు, మైసూర్, బికనీర్, తిరువాన్కూర్, కొచ్చిన్ బ్యాంకులలో షేర్లను జీవితభీమా కంపెనీచేత కొనిపించాలని కూడా టి. టి. కె. సూచించారు.

టి. టి. కృష్ణమాచారి కాపాడదలచుకొన్న [illegible] శ్రీ అయ్యంగార్ ప్రయత్నించారని శ్రీ హెచ్. ఎమ్. పటేల్ తరఫు న్యాయవాది ఆరోపించారు. దానిపై వివియన్ బోసు కమిటీ ఎట్టి వ్యాఖ్యానం చేయలేదు.

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు

మేధావి వర్గాన్ని కించపరిచే బిల్లు

ఆంధ్ర శాసన మండలి సమావేశంలో శ్రీ పి. శ్రీరామమూర్తి విమర్శ

హైదరాబాద్, డిశంబరు 1

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లు యూనివర్సిటీలలోని వారిని, మేధావులను, వైస్‌ఛాన్సలర్‌ను ఎన్నుకొనేపాటి అర్హత లేనివారిగా పరిగణించుతూ వారిని అవమానపరిచే దిగా ఉందని నేడు ఆంధ్ర శాసనమండలి సమావేశంలో బిల్లుపై చర్చను ప్రారంభిస్తూ శ్రీ పి. శ్రీరామమూర్తి గారు విమర్శించారు.

హైదరాబాద్, డిశంబరు 1 నేడు ప్రారంభమైన ఆంధ్ర శాసనమండలి సమావేశంలో ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై చర్చ జరిగింది. సభ్యులు తమ ప్రసంగాలలో అనేక కొత్త అంశాలను లేవనెత్తటం వలన చర్చ ఎంతో ఆసక్తి కలిగించే విధంగా జరిగింది.

ఈ బిల్లుపై చర్చ జరిగే ముందు ఆంధ్ర యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పదవీ కాలపరిమితిని 1959 ఏప్రిల్ వరకు పొడిగించుతూ సభవారు ఒక సవరణ బిల్లును ఆమోదించారు.

ఉస్మానియా యూనివర్సిటీ బిల్లుపై జరిగే చర్చను శ్రీ పి శ్రీరామమూర్తి (స్వ-ఉపాధ్యాయులు) ప్రారంభించుతూ [illegible] నియంత్రణ [illegible] మన దేశంలో శాసనసభల ద్వారా నియంత్రణాన్ని స్థాపిస్తున్నారని అన్నారు. విద్యామంత్రిగారు యూనివర్సిటీ సెనేట్‌ను, సిండికేట్‌ను, ప్రొఫెసర్లను [illegible] అడిగారు. ఈనాడు యూనివర్సిటీలలో వున్న మేధావులు ఈ బిల్లును చూచి ఎంతో అవమానకరంగా భావిస్తున్నారు. తమకు వైస్‌ఛాన్సలర్‌ను ఎన్నుకొనే అర్హత కూడా లేకుండా పోయిందా? అని వారు అడుగుతున్నారని చెప్పారు.

ఈ బిల్లులోవున్న ప్రకారం సిండికేట్ సెనేట్ల నిబంధనావళి తయారైతే ఇది మన యూనివర్సిటీ అని ఎవరూ గర్వపడవలసిన అవసరం ఉండదన్నారు.

శ్రీ ఎమ్. వి. శాస్త్రి (స్వ-పట్టభద్ర) మాట్లాడుతూ వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకొనే అవకాశం యూనివర్సిటీకి తప్పనిసరిగా ఉండాలిగాని బయటి అధికారుల జోక్యం ఉండరాదన్నారు.

శ్రీ కె. ఆనందం (కాం) కూడా ఇదే సూత్రాన్ని బలపరచారు. ఈ కమిటీ పేర్ల జాబితాను ఇవ్వాలని, ఆజాబితాలోంచి ఛాన్సలర్ వైస్ ఛాన్సలర్‌ను ఎన్నుకోవాలని అన్నారు. కొన్ని సందర్భాలలో వైస్ ఛాన్సలర్‌ను తొలగించటానికి తగు నిబంధన ఉంచాలన్నారు. తెలంగాణా, సర్కార్లు, రాయలసీమ ప్రాంతాలనుంచి [illegible] ఎస్ ఎల్ ఏ లను [illegible] కూడా యూనివర్సిటీ కోర్టు సభ్యులుగా తీసుకోవాలని, శాసన మండలి సభ్యులు కూడా ఎన్నుకొనే పద్ధతి అవసరం లేదని అన్నారు.

శ్రీ ఎమ్. వెంకటసుబ్బయ్య (కాం) బిల్లును సమర్థించారు.

అంతకుముందు శ్రీ పి. శ్రీరామమూర్తి ఒక వాయిదా తీర్మానం ప్రతిపాదిస్తూ కేరళలో భారత సేవక సమాజ్ కార్యదర్శి శ్రీ వి. వెంకటరత్నం అరెస్టు గురించి చర్చించాలని కోరారు.

ఇది శాంతిభద్రతలకు సంబంధించిన కేరళ విషయమని చెప్పి సభాధ్యక్షులు వాయిదాతీర్మానాన్ని త్రోసివేశారు. (వి. ఐ)

యూనివర్సిటీలు వ్యావహారిక భాషకు తగిన గౌరవమివ్వాలి

మద్రాసుసభలో ప్రముఖుల ప్రసంగాలు

మద్రాసు, నవంబరు 30

"వ్యావహారిక భాషను విశ్వవిద్యాలయాలు ప్రత్యేకంగా ఆమోదించవలసిన అవసరం లేకుండానే అది అమలులోకి వచ్చినట్లు అయింది. పరీక్షలకు వచ్చే విద్యార్థులు అందరూ గ్రాంథికంలో సమాధాన పత్రాలు వ్రాయడంలేదు. వ్యావహారికంలోనే వ్రాస్తున్నారు. [illegible] తగ్గిస్తూ పోతున్నా వారు పరీక్షలో మేము యిచ్చే 40 మార్కులతో ఉత్తీర్ణులు అవుతున్నారు. ఎక్కువైతే 10 మార్కులు తగ్గించినా ఏవిధమైన తగాదాలు లేకుండా ఒక నిర్ణయానికివచ్చి వ్యావహారిక భాషను ఆమోదించడానికి, మేము సిద్ధంగా వున్నాము. అటువంటి సభ ఏదైనా జరిపితే మేము కూడావచ్చి పాల్గొనడానికి అభ్యంతరంలేదు" అని నేటి సాయంత్రం దక్షిణ భారత హిందీ ప్రచారసభలో శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు రచించిన వ్యావహారిక భాషా వ్యాకరణం ఆవిష్కరణోత్సవ సభకు అధ్యక్షత వహిస్తూ శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయ వైస్ - ఛాన్సలర్, శ్రీ యన్. గోవిందరాజులు నాయుడుగారు అన్నారు.

సభా ప్రారంభంలో శ్రీ అద్దేపల్లి నాగేశ్వరరావుగారు, అధ్యక్షులకు పెద్దలకు స్వాగతం చెప్పారు. [illegible] ప్రముఖులు పంపిన శుభాకాంక్షలు కూడా చదివి వినిపించబడ్డాయి. సుప్రసిద్ధ పరిశోధకులు శ్రీ నేలటూరి వెంకటరమణయ్యగారు వ్యావహారిక భాషా వ్యాకరణాన్ని ఆవిష్కరించారు.

ఆంధ్రప్రభ అసిస్టెంటు ఎడిటర్ శ్రీ నీలంరాజు వెంకటశేషయ్యగారు శ్రీ గోపాలకృష్ణయ్యగారు రచించిన యీ వ్యాకరణ విశేషాన్ని వివరిస్తూ, తర్కశాస్త్రానికి సంబంధించిన యీ గ్రంథాన్ని [illegible] తెలుగులో తెచ్చినందుకు సంతోషం వెల్లడించారు. ఇంకా యిలా అన్నారు: వ్యావహారికభాష పత్రికలభాష. పత్రికల వ్యావహారిక భాషకు [illegible] అందుబాటులో లేనందువల్ల [illegible] భాష, పత్రికలు కూడా [illegible] ఎంతగానో [illegible] పత్రికలలో వున్నభాషకు ఏకరూపత లేదని, పత్రికలలో వచ్చే భాష చాలా దోషాలతో కూడి [illegible] ఆంధ్ర ప్రాంతాల్లోనూ వున్న వివిధ రూపాలను గ్రహించి ఒక స్పష్టమైన వ్యాకరణాన్ని రచించి, శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు కృతజ్ఞతాపాత్రులైనారు" అన్నారు.

అనంతరం శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు తన గ్రంథాన్ని శ్రీ స్వామినేని ముద్దునరసింహం, గిడుగు రామమూర్తిపంతులు, గురజాడ అప్పారావుగార్లకు కృతియిస్తూ కృతిపతులను గురించి మాట్లాడారు.

శ్రీ తాపీ ధర్మారావుగారి ప్రసంగం

అనంతరం శ్రీ తాపీ ధర్మారావు గారు మాట్లాడుతూ యిలా అన్నారు: నేను మొట్టమొదట గ్రాంథిక భాషావాదిని. అనంతరం శ్రీ గిడుగు రామమూర్తిపంతులుగారితో ఏర్పడిన సన్నిహిత సంబంధంతో భాషయొక్క వస్తుస్థితిని గ్రహించి వ్యావహారిక భాషావాదిని అయ్యాను. ఈ నూరేళ్ళలో, ఇటీవల ఇరవై సంవత్సరాలలోనూ వ్యావహారిక భాషలో ఎంతో మార్పు వచ్చింది. పత్రికల మూలంగా వ్యావహారిక భాష ప్రస్తుత దశకు వచ్చిందనడం నిస్సందేహమైన విషయం. వీరేశలింగంగారు మొదట గ్రాంథిక వాది అయినా, చివరకు తాము వ్యావహారిక భాషావాదిగా మారిపోయారు. శ్రీరామమూర్తి పంతులుగారి దగ్గరనుంచి ఈ నాటివరకు వ్యావహారిక భాషకు వ్యాకరణం వుండాలి అని ఆశిస్తూవుండేవారు. ఎవరికి వారు [illegible] పోయారు. ఈ నాటికీ వ్రాయాలి అని [illegible] వుండే [illegible] ఎలావ్రాయాలి [illegible] దానికి సమాధానం [illegible] పోయారు. ఇంతచిన్న వయస్సులో యింతటి మహోత్కృష్టమైన పరిశ్రమ చేసినందుకు శ్రీ గోపాలకృష్ణయ్యగారిని చూచి, అందరూ ఆశ్చర్యపడుతున్నారు. ఆయన [illegible] చదువుకున్న తెలుగు, సంస్కృత భాషల్లో గట్టి - కృషిచేసి, భాషా సంఘంలో ప్రవేశించారు. అయితే, [illegible] ఎవరూ చేయలేని పనిని యీనాడు వీరు చేశారు. విశ్వవిద్యాలయాలు వ్యావహారిక భాషను అంగీకరించాలి. [illegible] వ్యావహారిక భాషను [illegible] వ్యావహారికభాషను ఆమోదించాలి [illegible] ఏ విధ మైన [illegible] తెలుసుకొనేందుకు వ్యాకరణం లేకపోయింది [illegible] అన్నారు. ఇప్పుడు మన గోపాలకృష్ణయ్యగారి కృషివల్లనూ ఒక వ్యాకరణం వచ్చింది. కాబట్టి ఇప్పుడైనా విశ్వవిద్యాలయాలు వ్యావహారిక భాషను అమలు చేస్తారని ఆశిస్తున్నాను.

అనంతరం శ్రీ బులుసు వెంకటరమణయ్యగారు మాట్లాడుతూ వ్యాకరణ రచనలో గోపాలకృష్ణయ్యగారు చాలా గొప్పకృషి చేశారన్నారు. శ్రీ పి. ఎ. గణపతిశాస్త్రిగారు మాట్లాడుతూ ఇంగ్లీషుభాషలో వ్యాకరణ గ్రంథాలు వ్రాయాలంటే [illegible] అలాగే తెలుగులో [illegible] కూర్చుని చేయదగిన పనిని గోపాలకృష్ణయ్యగారు ఒక్కరే చేశారని అన్నారు.

శ్రీ తిరుమల రామచంద్రగారు మాట్లాడుతూ క్రియా పరిచ్ఛేదంలో [illegible] రూపాలను శ్రీ గోపాలకృష్ణయ్యగారు చక్కగా క్రోడీకరించి, ప్రతిపాదించినందుకు అభినందించారు.

అధ్యక్షులు శ్రీ గోవిందరాజులు నాయుడుగారు మాట్లాడుతూ యిలా అన్నారు: "వ్యావహారికభాషను ఆమోదించడానికి మాకేమీ అభ్యంతరం లేదు. కాలానుగుణ్యంగా భాష మార్పుచెందడం ఎంతైనా అవసరం. [illegible] తెలుగు [illegible] సంస్కృతం [illegible] ఎంతో నష్టపోయింది [illegible] సంస్కృతం వల్లనే తెలుగు [illegible] ప్రత్యేకంగా [illegible] అవసరంవుంది. ఇట్టి గ్రంథాలు రచించిన శ్రీ వడ్లమూడి గోపాలకృష్ణయ్యగారు ఎంతైనా అభినందనీయులు" అన్నారు.

ఆహార ధాన్యాల వర్తకం ఉత్తర్వు

హైదరాబాద్, డిశంబరు 1

ఆహార ధాన్యాల వర్తకం ఉత్తర్వు డిసెంబరు 8వ తేదీ నుండి అమల్లోకి వస్తుందని ఆంధ్ర ప్రభుత్వం ప్రకటించింది.

వెంప భూస్వాముల దురంత చర్యలు

నర్సాపురం, నవంబరు 30

పశ్చిమగోదావరిజిల్లా మొగల్తూరు ప్లానింగు అండ్ బ్లాక్ డెవలప్‌మెంటు కమిటీ సభ్యులు శ్రీ కలిదిండి తాతరాజు అనే నర్సరాజుగారి కుమారుడు, వ్యవసాయకూలీ ఉక్కుల రామస్వామి కుమారుడు ఇటీవల పశువులను యాండ్లకు తోలుకువచ్చే సందర్భంలో చేచీలుబడి ఇరువురు కొట్టుకొన్నారు. కరణం కారణమేమిటో కనుక్కొనకుండానే భూస్వామి నర్సరాజుగారి మనుష్యులు ఉక్కుల రామస్వామి వగైరాలపైబడి చితుకగొట్టారు. రామస్వామి కుమారుని క్రిందపడగొట్టి తన్నారు. ఇంతా చేసిపైగా వంగలు క్రొత్త కారదీయ ప్రయత్నించారు. పైగా 200-0-0 రూపాయలు అప్పు తీసుకొన్నట్లు వెంటనే ప్రామిసరీ నోటు వ్రాసి సంతకాలు చేయించారు.

వ్యవసాయకూలీ చిన్నన్న ఎంతో శ్రమపడి 10 ఏండ్లక్రితం కట్టుకున్న ఇంటిని (రూ. 500 లు చేస్తుంది) బ్లాక్ ప్లానింగ్ అండ్ డెవలప్‌మెంటు కమిటీ, వైస్ ప్రెసిడెంటు శ్రీ కొమ్మెర్ల రంగరాజుగారి తమ్ముడు వెంకటసుబ్రహ్మణ్యరాజుగారు కాజేయాలని చూస్తున్నారు. లోగడ చిన్నన్నను మోసగించి తన ఇంట్లో చిన్నన్న అద్దెకు వుంటున్నట్లుగా అద్దెచీటి ఒకటి సృష్టించినట్లు తెలుస్తూవుంది.

పై దౌర్జన్యాలను నిరసిస్తూ నవంబరు 28 వ తేదీ వెంప గ్రామ వ్యవసాయ కార్మిక సమావేశంలో తీర్మానించారు. శ్రీ పెదపాటి సూరాలు సమావేశానికి అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ యువజన సదస్సు సన్నాహాలు

ఏలూరు, నవంబరు 30

ఏలూరులో డిసెంబరు 20, 21 తేదీలలో జరిగే ప్రదేశ్ యువజన సదస్సును జయప్రదం మొనరించేందుకు పశ్చిమ గోదావరి జిల్లాలోని యువజనులంతా కదిలి పనిచేస్తున్నారు.

సదస్సు సందర్భంలోనే ఏలూరులో డిసెంబరు 20 వ తేదీన ఏకపాత్రాభినయం, విచిత్రవేషధారణ, కృష్ణిగానం పోటీలుకూడా జరుపబడుతాయి.

నవంబరు 16 వ తేదీన కలుగు తాలూకా యువజన కార్యకర్తల సమావేశమై ఏలూరు సదస్సుకు 8 ఏకాంకి నాటికలు, ఒక సమిష్టిగాన దళం, 20మంది ప్రతినిధులను పంపాలని నిర్ణయించారు.

నిడుదవోలుతాలూకా కార్యకర్తల సమావేశం నవంబరు 20 వ తేదీన జరిగింది. పదిహేను మంది ప్రతినిధులను పంపాలని, ఒక నాటిక, ఏకపాత్రాభినయ విరాలను పంపాలని నిర్ణయించారు.

ఏలూరులో కాళిదాస జయంతి

ఏలూరు, నవంబరు 30

ఏలూరు సి. యం. హెచ్. ఎ. కళాక్షేత్రం వారు కాళిదాస జయంతి అతివైభవంగా జరిపారు. సభకు శ్రీ ఆర్. ఎ. రామలింగారెడ్డి కళాశాల సంస్కృత విభాగ అధ్యక్షులు శ్రీ శిష్ట్లా శేరయ్యశాస్త్రి గారు ఎం. ఏ. అధ్యక్షత వహించారు.

విజయవాడ ఆకాశవాణి నాటక ప్రయోక్త శ్రీ బందా కనకలింగేశ్వరరావుగారు కాళిదాసు రచనలలో కన్పించే కవితాశిల్పాన్ని సోదాహరణంగా, ఆంగ్లకవి షేక్స్పియరు రచనలతో పోల్చారు. కాళిదాసు రచనలు భారతీయాత్మను అద్భుతంగా ప్రతిబింబింపచేస్తున్నాయన్నారు.

విజయవాడ కళాశాల ఉపన్యాసకులు శ్రీ అక్కిరెడ్డి సత్యనారాయణగారు కాళిదాసు కవితాత్మను విపులీకరించి చెప్తూ భారతీయమైన వర్ణనలతో పాటు, ఆధ్యాత్మిక చింతనను మేళవించి మానవునిలోగల దైవాంశనుకూడ వ్యక్తంచేసిన కవిపుంగవుడు కాళిదాసని పేర్కొన్నారు.

శ్రీ రొంపిచర్ల భట్టకు శ్రీనివాసాచార్యులుగారు మేఘసందేశం నుండి ముఖ్యఘట్టాలను వ్యాఖ్యానంచేశారు.

కళాక్షేత్రం నాటక శాఖవారు 'కాళిదాసు' నాటకంనుండి కొన్ని రంగాలను ప్రదర్శించారు.

కృష్ణాజిల్లా యువజన సదస్సు

డిసెంబరు 13, 14 తేదీల్లో విజయవాడలో ఏర్పాటు

విజయవాడ, డిసెంబరు 1

కృష్ణాజిల్లా యువజన సదస్సు డిసెంబరు 13, 14 తేదీలలో విజయవాడలో జరుగుతుంది.

ఈ సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ శ్రీ కంఠంనేని అచ్యుతరామయ్య (జిల్లా యువజన సంఘ కార్యదర్శి), ఎం. యస్. ఆర్. కృష్ణ (జిల్లా యువజన సంఘ సహాయ కార్యదర్శి), చిట్టినేని జనార్దనరావు (ఆం. ప్ర. యు. సమాఖ్య కన్వీనింగ్ కమిటీ మెంబరు), యస్. వెంకటేశ్వరరావు (విజయవాడ పట్టణ యువజన సంఘాధ్యక్షులు), కొల్లి నాగేశ్వరరావు (జిల్లా విద్యార్థి ఫెడరేషన్ కార్యదర్శి), యస్. నాగేశ్వరరావు (కృష్ణా జిల్లా విద్యార్థి ఫెడరేషన్ నాయకులు) ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

మనజిల్లాలో యువజనోద్యమం ఈనాడు నామమాత్రంగాకూడ లేదు. బలీయమైన యువజనోద్యమం నిర్మించాల్సిన చారిత్రకావసరం ఎంతైనా వుంది. యువజనోద్యమం లేకపోవుట వలన యువతీ యువకులు అనేక సాంఘిక దురాచారాలకు లోనై జాతీయ పునర్నిర్మాణంలో భాగస్వాములు కాలేకపోతున్నారు. ఒకవైపు దేశపునర్నిర్మాణంలో పాల్గొని పాతకాలపు అవలక్షణాలనుండి బయటపడాలనే తపనతో, జిజ్ఞాస తీవ్రంగానే వుంది. పై కర్తవ్య నిర్వహణతో పాటు యువతీ యువకుల శారీరక, మానసిక వైజ్ఞానికాభివృద్ధికి ఆయా రంగాలలో కృషిచేయాల్సి వుంది. నిరుద్యోగము, ఏమిటోదని అయోమయ పరిస్థితి యువతీ యువకుల నెదుర్కొంటున్నవి.

కనుక వీటిపై ఆలోచించి సాహిత్య ఆలోచనలనుండి, కుల, మత, వర్గ, రాజకీయ విభేదాలు లేకుండా మన జిల్లాలో ఐక్య యువజనోద్యమం నిర్మించటానికి యువతీ యువకులు కార్యకర్తలుగా ముందుకువచ్చి జిల్లా యువజన సదస్సులో పాల్గొని తమ యొక్క సూచనలు, కృషిద్వారా ఉద్యమ పురోభివృద్ధికి తోడ్పడాలని, సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం.

వేతనాల చట్టం

లారీ కార్మికులకు కూడా వర్తింపజేయాలని విజ్ఞప్తి

బందరు, నవంబరు 30

రాష్ట్రప్రభుత్వం లారీ కార్మికులకుకూడా వేతనాలచట్టం వర్తింపచేయాలని కోరుతూ కృష్ణా మోటార్ ట్రాన్స్‌పోర్టు వర్కర్సు యూనియన్ వార్షికోత్సవ సభలో తీర్మానించారు.

ఈసభ నవంబరు 22 వ తేదీన బందరులో డాక్టర్ మాటూరి రంగయ్యగారి అధ్యక్షతన జరిగింది.

లేబరు ఆఫీసరు చేస్తున్న కన్సిలియేషను కార్యకలాపాలన్నీ చాలా కాలయాపనకే వినియోగపడుతున్నాయి. అందువల్ల యజమానులకు లాభం, కార్మికులకు నష్టం కలుగుతున్నాయి. కనుక ప్రతిజిల్లాకు ఒక ట్రిబ్యునల్ యేర్పాటుచేసి కార్మికులకు యజమానులకు వచ్చే వివాదాలను పరిష్కారం చేయాలని, ట్రిబునల్ తీర్పే చివర తీర్పుగా వుండాలని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

ప్రభుత్వం బస్సుట్రాన్స్‌పోర్టును జాతీయంచేసే సందర్భంలో కొన్నిరూట్లను మాత్రమేగాక అన్ని రూట్లను సాధ్యమైనంత త్వరలో ఒకేసారిగా జాతీయం చేయాలని స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషనులోనికి ఆయా రూట్లలోని కార్మికులందరిని తీసుకొని, అందరి జీతాల భత్యాల విషయంలో ఒకే పద్ధతిని అవలంబించాలని కోరారు.

రాత్రి డాక్టరు మాటూరి రంగయ్యగారు ప్రతినిధులు చెప్పిన విషయాలను గోడ్డురవాణా కార్పొరేషను బోర్డులో పరిశీలించే విషయమై ఆలోచిస్తానన్నారు. తరవాత నూతన కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు.

ఉన్నత విద్యకై రాత్రి కళాశాలలు

గుంటూరు, నవంబరు 30

హైద్రాబాదులోవలెనే, తగినంత మంది ప్రభుత్వ, పారిశ్రామిక, వ్యాపార సంస్థల ఉద్యోగులు ఉండే ముఖ్య కేంద్రాలన్నింటిలోనూ రాత్రి కళాశాలల తరగతులు ప్రారంభించటం అవసరమని ఆంధ్రప్రదేశ్ యువజన సమాఖ్య ఆర్గనైజింగ్ కమిటీ కన్వీనరు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ, ఆంధ్రరాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి శ్రీ జి. వి. నారాయణమూర్తి ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

అందులో యింకా యిలా వుంది.

మనదేశంలో విద్యావిషయకాభివృద్ధి కొరవడింది ఆర్థికఇబ్బందులవలన ఎంతోమంది యువతీయువకులు పై చదువులు చదువుకోవాలనే ఆసక్తి ఉండికూడా గత్యంతరంలేక ఏదో ఉద్యోగాలకోసం పోవలసివస్తున్నది.

అలాంటి వారందరికి ఉన్నత విద్యావకాశాలు కల్పించే నిమిత్తం రాత్రికళాశాలల తరగతులు అవసరం. ఈ విషయంలో ఉస్మానియా విశ్వవిద్యాలయం ఆదర్శప్రాయంగా వుంది.

వచ్చే విద్యాసంవత్సరంనుండి విశాఖపట్టణం, కాకినాడ, విజయవాడ, గుంటూరు, అనంతపురం, తదితర జిల్లా కేంద్రాలలో రాత్రి కళాశాల తరగతులు ప్రారంభించేందుకు చర్యలు సత్వరమేతీసుకోవలసిందిగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, ఆంధ్ర శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయాలకు విజ్ఞప్తిచేస్తున్నాము.

ఈ విషయంలో కూడా తక్షణమే ఆందోళన ప్రారంభించి వచ్చే విద్యాసంవత్సరంనుండి కనీసం కొన్ని ముఖ్యకేంద్రాలలో నైనా సాధించేందుకు పూనుకోవలసిందిగా విద్యార్థి, యువజనులకు విజ్ఞప్తి చేస్తున్నాము.

ఈకోర్కెను బలపరచవలసిందిగా వివిధస్థానిక సంస్థలకు ప్రజాప్రతినిధులకు ప్రజాసంఘాలకు మనవి చేస్తున్నాము.

మాచాపురంలో గూండాల స్వైరవిహారం

సిద్దిపేట, నవంబరు 28

మెదక్‌జిల్లా సిద్దిపేట తాలూకా మాచాపురంలోకొంతమందిగూండాలు రైతులపైబడి రాత్రులందు దోచుకొని డబ్బు చేసుకొంటున్నారు. ఆమ మండల కాంగ్రెసు చినకోదూరు గారాంరెడ్డి, పోలీసు ఇన్‌స్పెక్టరుకు మట్టిచెప్పవలసింది మట్టిచెప్పాము కాబట్టి తమన్ని ఎవరూ ఏమీచేయలేరని బాహాటంగా చెప్పుకొంటున్నారు.

ఇప్పటికి నాలుగు సార్లు పైగా దోచుకొన్నారు. 21 వ తేదీ రాత్రి 10 గంటల సమయంలో యేదుల్ల రామవ్వ పైని (10 తులాలు అయ్యేది) యేకేటి గంగయ్య, జగ్గయ్య, నారయ్య మొదలగువారు రోజూ యీ విధంగా ప్రజలపైబడి దోచుకరావటం, అమ్ముకోవడం, అన్యాయమని అన్నవారిని కొట్టటం జరుగుతోంది.

యేదుళ్ళ రామవ్వ వైపున కోసుక పోతుంటే అడ్డం పోయినందుకు ఆమెను గొంతుపిసకబట్టి రెండు తులాల బంగారు గుండ్లు త్రెంపుకపోయారు. రామవ్వ భర్త నారాయణను గాయపర్చారు. రాత్రిపూట ఇంటిమీదికి పోయి చంపుతామని బెదిరించారు కూడా. రామవ్వ ఒంటినిండ దెబ్బలు తగిలి చావలేనిస్థితిలోవున్నది వెంటనే ఇన్‌స్పెక్టరును ఇక్కడి నుండి బదిలీచేసి, ప్రజలకు రక్షణ యివ్వాలని తాలూకా కమ్యూనిస్టు పార్టీ, ప్రభుత్వాన్ని కోరుతోంది.

"రణస్థలం" ప్రాంతంలో చెరువులకుగండ్లు

రణస్థలం, నవంబరు 29

శ్రీకాకుళంజిల్లా చీపురుపల్లి తాలూకా "రణస్థలం" ప్రాంతంలో వర్షాలవల్ల చెరువులన్నింటికి గండ్లు పడ్డాయి. స్థానికంగా 150 ఎకరాల వరిపంట నాశనమైంది. మిగతా మెరక పొలాలు ఈ నెలలో తెనుగాలివల్ల నేలకు ఒరిగిపోయాయి

మానుకోట తాలూకాలో కాంగ్రెస్‌వారి హద్దుమీరిన దౌర్జన్యాలు

మానుకోట, నవంబరు 26

వెన్నారం గ్రామంలో మల్లం గోపయ్య, రాములు నర్సయ్య మొదలగు కాంగ్రెసువారి నాయకత్వాన కొంత ముఠాను ప్రోగుచేసుకొని పెత్తందార్లకు వ్యతిరేకంగా ఉన్నవారియిండ్లపైబడి దాడిచేయడం, హింసించడం, యిండ్లు పీకడం, గ్రామంలో వుండనివ్వకుండా వెళ్ళగొట్టడం మొదలగు దౌర్జన్యాలు ప్రారంభించారు. ఇన్నింటికి గురి అయినవారి వివరాలు ఈక్రిందివిధంగా వున్నాయి.

1. కమ్మరి గోపులు కుమారు పుట్టెడు ధాన్యం, జొన్నలకండె చేను మేపారు.

2. మిర్యాల బిక్షం యింటిముందు మలమూత్రాలు పోయడం, యింటిపైబడి అతను, భావమరిదిని కొట్టారు.

3. ఊరబెద్ది నారాయణ, పూరబెద్ది మహాలక్ష్మి, శెట్టి పట్టాభి ఆవుల అచ్చమ్మ, ఆవుల ఆగయ్య, మొదలగువారిని హింసించారు. ఆవుల ఆగయ్య ఇంటిపైబడి ఒక బర్రె, ఒకదున్నపోతు అమ్ముకొని యిల్లును పీకిపారవేశారు.

గ్రామోద్యోగీయ కళాశాల వార్షికోత్సవం

విజయవాడ, నవంబరు 30

సుందరమ్ గ్రామోద్యోగీయ కళాశాల 34 వ వార్షికోత్సవం విజయవాడ గవర్నరుపేట కళాశాల భవనంలో ప్రిన్సిపాల్ శ్రీ బొడ్డపాటి పూర్ణ సుందరరావుగారి అధ్యక్షతన జరిగింది. శ్రీ బి. హెచ్. పట్టాభిరామారావు, వి. వెంకటేశ్వరరావు, రామనాథంగార్లు ఉపన్యసించారు.

వార్షిక నివేదికను శ్రీ బొడ్డపాటి లక్ష్మీ సుబ్బారావుగారు (కరస్పాండెంటు) చదివారు. ఇప్పటికి సుమారు 5000 మందికి పైగా శిక్షణపొందిన యీ కళాశాల చరిత్రను, ప్రాముఖ్యతను గూర్చి ప్రిన్సిపాల్ వివరించారు.

కళాశాలను రికగ్నైజ్ చేయవలసిందిగాను, కళాశాల స్వంత భవన నిర్మాణానికి తగిన స్థలం విజయవాడలో మంజూరు చేయవలసిందిగాను ప్రభుత్వాన్ని అర్థిస్తూ తీర్మానించారు.

పోలీసు మొహరీలు దౌర్జన్యం

దేవరకొండ, నవంబరు 25

దేవరకొండ పట్టణం పోలీసు స్టేషన్ మొహరీలు ఫోను డబ్బా పెట్టుకొని జీవించే రైతుసంఘ కార్యకర్త రాములును తమలపాకులు ఉచితంగా ఇవ్వమని అడిగితే యివ్వనందుకు తప్పత్రాగివచ్చి "నేను వస్తే ఇవ్వవా? నీయయింద బలుపా. నీవు కమ్యూనిస్టువు అని అనుకుంటున్నావేమో, నిన్నూ, నీపార్టీనీకన్నా తాను" అంటూ బూతులు తిడుతూ చెప్పుతో కొట్టి అనేక విధాల అవమాన పర్చినాడు. మొహరీల దౌర్జన్యంపై తాలూకా సర్కిల్ ఇన్‌స్పెక్టరువద్ద అర్జీ పెట్టుకున్నప్పటికీ నేటివరకు ఏలాంటి విచారణ జరపలేదు.

సోషలిస్టు దేశాల లలితకళా ప్రదర్శన

త్వరలో మాస్కోలో

మాస్కో, నవంబరు 28

సోషలిస్టు దేశాల లలితకళా ప్రదర్శనం ఒకటి మాస్కోలో త్వరలో ప్రారంభం కాబోతూంది ఇందుకు సన్నాహాలన్నీ సాగిపోతున్నాయి.

లలితకళా రంగంలో సోషలిస్టు దేశాలు సాధించిన విజయాలను ప్రపంచానికంతటికీ చాటి చెప్పేందుకు ఈ ప్రదర్శన జరుగుతున్నదనీ, ఇందులో పన్నెండు దేశాలు పాల్గొంటాయనీ వివరిస్తూ సెర్గీ గోనెర్‌కోవ్ 'ప్రావ్దా' పత్రికలో ఒక వ్యాసం రాశారు. చిత్ర రచనలు, శిల్పాలు మొదలగువాటి రెండువేలకు పైగా ఈ ప్రదర్శనలో ఉంటాయన్నారు. సోషలిస్టు సమాజంలోని నూతన మానవుడూ, శాంతి, ప్రజాస్వామ్యం, సోషలిజం అనే ఉత్తమోత్తమ లక్ష్యాలను పూర్తిగా సాధించేందుకు అతడు సాగిస్తున్న పోరాటం - ఇవే వీటన్నిటిలోనూ వస్తువుగా ఉంటాయని ఆయన వివరించారు. (టాస్)

గీత పారిశ్రామికుల సహకార సంఘాలకే అబ్కారీ మామ్లాలు

షర్ఖీ తాలూకా కమ్యూనిస్టు మహాసభ అభ్యర్థన

షర్ఖీ, నవంబరు 29

హైద్రాబాదుజిల్లా షర్ఖీతాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ ఈనెల 21 వ తేదీన బందరావిరాలగ్రామంలో జరిగింది. 30 మంది ప్రతినిధులు హాజరయ్యారు. మహాసభకు రాష్ట్ర కమ్యూనిస్టు నాయకులు శ్రీ బద్దం యెల్లారెడ్డి, హైద్రాబాదుజిల్లాకమ్యూనిస్టు సమితిసభ్యులు శ్రీ పి లక్ష్మీదాసు వచ్చారు.

తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ జి. రంగదాసు తాలూకా రాజకీయ పార్టీ నిర్మాణ పరిస్థితిపై నివేదిక ప్రవేశపెట్టారు. హైద్రాబాదు జిల్లా కమిటీ కార్యదర్శి శ్రీ కె. కృష్ణమూర్తి జాతీయ అంతర్జాతీయ పరిస్థితులను అమృతసర్ మహాసభ నిర్ణయాలను వివరించారు. చర్చల అనంతరం తాలూకా కార్యదర్శి నివేదికను మహాసభ ఆమోదించింది.

పులిమామిడి భూస్వామి దౌర్జన్యాలకు వ్యతిరేకంగా నిలబడిన రైతులపై పార్టీనాయకుల కార్యకర్తలపై విచక్షణా రహితంగా సాగించబడుతున్న పోలీసు నిర్బంధాన్ని నిరసిస్తూ అధికారంలోనున్న కాంగ్రెసు, పెద్దల బంధు పక్షపాత వైఖరియే ఈ నిర్బంధానికి కారణమని ఖండిస్తూ, ప్రజల న్యాయసమ్మతమైన పోరాటానికి సానుభూతి తెలుపుతూ మహాసభ తీర్మానించింది.

షర్ఖీ తాలూకాలో అధికసంఖ్యాకులుగా నున్న గీత పారిశ్రామికుల సహకార సంఘాలకే అబ్కారీ మామ్లాలివ్వాలని ప్రభుత్వానికి మహాసభవిజ్ఞప్తిచేసింది. బందరావిరాల, మోతకాల్వ, పిల్లాయిపెల్లి, నాగారం కాల్వలను మరమ్మతుచేసి పునర్నిర్మించాలని యిదివరకెన్నో పర్యాయాలు ప్రభుత్వ దృష్టికి తెచ్చినా సర్వే మాత్రం చేసి యింకా పని ప్రారంభించలేదని, ప్రతి సంవత్సరం వందలకొద్ది డబ్బు వెచ్చించినా రైతులకు సరిగ్గా నీరందడం లేదనీ, ఈ కాల్వలను రిపేరింగు, రిమోడలింగు చేసినచో దరూరు 8 వేల యెకరాలకు పైగా భూమికి నీరుఅందగలదని, కాబట్టి ఈవిషయమై ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని మరొక తీర్మానం చేశారు.

సాయంత్రం జరిగిన బహిరంగ సభకు శ్రీ జి. రంగదాసుగారు అధ్యక్షత వహించారు. రాష్ట్ర నాయకులు శ్రీ బద్దం యెల్లారెడ్డి రెండవ పంచవర్ష ప్రణాళికను ఎదుర్కొంటున్న సంక్షోభాన్నిగూర్చి కాంగ్రెసు ప్రభుత్వం దివాలాకోరు విధానాలను గూర్చి సవివరంగా చెప్పారు. శ్రీ పి లక్ష్మీదాసు నేడు కార్మికుల పట్టణ మధ్యతరగతి ప్రజల ఎదుర్కొంటున్న యిబ్బందులను వివరించారు. శ్రీ చింతపెల్లి హనుమంతరెడ్డిగారు కేరళరాష్ట్రంలో నేడు జరుగుతున్న ఆదర్శవంతమైన పరిపాలననుగూర్చి వివరించారు. శ్రీ కె. కృష్ణమూర్తి (హైద్రాబాదుజిల్లా కార్యదర్శి) గారు ఈ తాలూకా ప్రజా పోరాటాలకు నాయకత్వం వహించి కాంగ్రెసు మిలిటరీ తుపాకి గుండ్లకు బలియైన అమరవీరులు కోదండరామిరెడ్డి బాల్‌రెడ్డి, సూర్యనారాయణ, హనుమయ్య గారలనుగూర్చి చెబుతూ శాంతిసాధనాయోధులు వీలైతే, ప్రజాతంత్రాన్ని సాధించి వారి ఆత్మకు శాంతి చేకూర్చగల బాధ్యత యిక్కడి ప్రజలపై వుందని చెప్పారు.

ఆనట్ల వైజ్ఞానిక దళం శ్రీ పుష్పాల సత్యయ్యగారి దళంవారు భూస్వామి పీడితులు, గొల్లసుద్దులు ప్రదర్శించారు

పోతారెడ్డిపేట పట్వారీ దుర్మార్గం

సిద్దిపేట, నవంబరు 25

మెదక్‌జిల్లా సిద్దిపేట తాలూకా పోతారెడ్డిపేట గ్రామ రైతులంతా ఈమధ్యనేరైతుసంఘం కార్యాలయం పెట్టుకున్నందుకు, పట్వారీరైతులపై బస్తకబందీలోమరికచేయనిరాకరిస్తున్నాడు. మీరంతాకమ్యూనిస్టుపార్టీలో చేరారని తిడుతూ మొదటి నెంబర్లు వదలి క్రింది నెంబర్లను తకబందీ చేయించుకున్నాడు. అధికవర్షాలవల్ల పూరాను పంటలు పండక నష్టపడిన రైతులు కనీసం తేవినిముందుగానైనా సేద్యం చేసుకుందామని వున్న సమయంలో పట్వారీ యిలాచేయటంవల్ల రైతులలో పెద్ద ఆందోళన ప్రారంభమయింది.

ఈ పట్వారీ స్కూల్ సెస్సునుక్రింద 4,500/లు వసూలుచేసి సర్కారు ఖజానాలో జమచెట్టలేదు. దీనిగురించి ప్రజలంతా ఐక్యంగా అడుగుతే మీరంత కమ్యూనిస్టు పార్టీలో చేరారని పోలీసు ఇన్స్‌పెక్టర్ మీ పేర్లన్ని నోట్ చేసి పంపించమన్నాడని బెదిరిస్తున్నాడు. మాలగుజారి రకాలు వసూలుచేసి రశీదులు కూడా యివ్వలేదు. అందు కొరకు ప్రభుత్వం వసూలుకు 15 రోజుల ముందుగా కిస్తీబంది చావడిలో పెట్టించాలని ప్రజలు కోరుతున్నారు. ఇతడు పేరుకు మాత్రం గుమస్తాను పెట్టి వెనుకవుండి యీ నాటకం ఆడుతున్నాడు.

ఈ గ్రామం క్రింద నాల్గు చిన్న పల్లెలున్నాయి. వారి నందరిని యిక మాదిరిగా ఎన్నో యిబ్బందులకు గురిచేస్తుంటూ ప్రజల్లో చీలికలు పెట్టించిడబ్బులాగుతున్నాడు. ప్రజల ఇళ్ళ ఆవరణలో వున్న ఈతచెట్లు కొట్టించి దొర్గస్లాప్చి ఇటికె బట్టీలు పెట్టించుకున్నాడు, ఉదాహరణకు కటికె రాజారాం యింటివద్ద పెద్దఈత చెట్టుకొట్టించాడు. ఈ విషయం తెలిసి అతడు నిజామాబాదు నుంచి వచ్చి యీ దేమి అన్యాయమని అన్నందుకు దుర్భాషలాడి పోలీసు స్టేషనునుంచి పోలీసులను తీసుకువచ్చాడు వారు రాత్రి 10 గంటలకు యింటిపైబడి కప్పునుంచి యింటిలోనికి దిగి లోపల వున్నవారి నందరిని చితకబాది పెట్టినారు ఇలాంటి అన్యాయాలు యెన్నో జరుగుతున్నవి.

భూసంస్కరణలపై రెవిన్యూమంత్రి 'హితవు'

మానుకోట, నవంబరు 28

రాష్ట్ర రెవిన్యూమంత్రి శ్రీ కళా వెంకటరావు ఇక్కడికి ఈ నెల 28న వచ్చినప్పుడు చుట్టుపట్టున గల 15 గ్రామాల నుండి 6 వందల మంది ప్రజలు మంత్రివద్దకు ఊరేగింపుగా వెళ్ళి హైద్రాబాద్ భూసంస్కరణల చట్టం పూర్వంకూడదని, పేదసాగు పంటపై అదనపు శిస్తు రద్దుచేయాలని బంజరాయి భూములకు పట్టాలు ఇవ్వాలని విజ్ఞప్తి పత్రాలు సమర్పించారు.

ప్రజలకు మంత్రి సరియైన సమాధానం చెప్పకపోగా, భూసంస్కరణల సంగతి మీకెందుకని అక్కడికి వచ్చిన వారిని మందలించారు.

భూసంస్కరణల ప్రచార సమితి

డిసెంబరు 10 వ తేదీన హైద్రాబాదులో సమావేశం

హైద్రాబాద్, నవంబరు 30

ఆంధ్రప్రదేశ్ భూసంస్కరణల ప్రచారసమితి సమావేశం డిసెంబరు 10 వ తేదీన స్థానిక గాంధీ భవనంలోని కార్యాలయంలో జరుగుతుందని కన్వీనరు శ్రీ నావిలాల గోపాలకృష్ణయ్యగారు తెలియజేస్తున్నారు.

హెల్తు సెంటరుకై ప్రజల విరాళం

రేకపోలు, నవంబరు 26

సూర్యాపేట జాతీయ విస్తరణ కేంద్రం అధ్వర్యాన రేకపోలులో ప్రైమరీ హెల్తుసెంటరు యేర్పరచుటకు ప్లాను ఎడ్వైజరీ కమిటీ నిర్ణయించిన దానికి తదనుగా ప్రజలుయిచ్చారా పూరాసురై నారం రోజులలో పదివేలు పెంతము వసూలు చేశారు.

కార్యక్రమం అడిగినదాని కదపుగా ప్రజలు నాల్గవాలు మొదలుకొని వందల సంఖ్యలో విరాళములు యిచ్చి రెండు యకరముల భూమిని కూడ విరాళముగా యిచ్చారు.

సూర్యాపేట తాలూకాకాంగ్రెస్ నాయకులు శ్రీ రాయు రాజేశ్వరరావు, శ్రీ డాక్టరు శర్మ, కమ్యూనిస్టు నాయకులు శ్రీ బి. నర్సింహారెడ్డిగారలు యిందుకై ఐక్యంగా కృషిచేశారు.

భూత, భవిష్యత్ వర్తమాన భారతం

సోవియట్‌లో చిత్రరచన

బాకు, నవంబరు 28

భారతదేశ భూత, భవిష్యత్, వర్తమాన జీవితాలను ప్రతిబింబిస్తూ ప్రఖ్యాత అజెర్‌బైజాన్ చిత్రకారుడు మైకేల్ అబ్దుల్లాయెవ్ కొన్ని చిత్రాలను రచించటానికి పూనుకున్నారు. వీటిలో మొదటిది పూర్తయింది. దీనికి "బ్రిటిష్ స్మారకం" అని చిత్రకారుడు నామకరణం చేశారు. ఒక బ్రిటిష్ సైనికుడు తన తుపాకీకున్ని భారతదేశం గడ్డమీద బలంగా నాటిన దృశ్యం ఈ చిత్రంలో వుంది. ఆ ప్రక్కనే బక్కచిక్కి ఎముకల గూడులాగున్న ఒక భారతరైతు చిత్రించబడ్డాడు.

అబ్దుల్లాయెవ్ రెండవచిత్రాన్ని ప్రారంభించారు. దానిపేరు "భారతదేశంలో అరుణోదయం" (టాస్)

నెల్లూరులో శేరుబియ్యం ముప్పావలా

నెల్లూరు, నవంబరు 30

నెల్లూరుపట్టణ మునిసిపల్‌వర్కర్సు యూనియన్ జనరల్‌బాడీ సమావేశం నేడు యూనియన్ అధ్యక్షులు శ్రీ తేరే నాయుడు (మునిసిపల్ కౌన్సిలరు) అధ్యక్షతన జరిగింది సమావేశానికి 100 మందికిపైగా కార్మికులు హాజరైనారు ఇంతవరకు యూనియన్ కార్యకలాపాలనుగూర్చి శ్రీ రాయప్ప, శ్రీ వి. రామకోటయ్య గార్లు వివరించారు

సభలో ఈ క్రింది తీర్మానాలు చేయబడినవి: నెల్లూరు పట్టణంలో రోజు రోజుకు బియ్యంధర పెరుగుతోంది. సేరు 1కి 0-12-0 చొప్పున అమ్ముచున్నారు. కావున ప్రభుత్వం వెంటనే సేరు 1కి 0-8-0 వంతున చౌకడిపోలద్వారా అమ్మించవలసినదిగా ఈ సమావేశం కోరుతోంది.

సభలు సమావేశాలు

రామచంద్రపురం తాలూకా కమ్యూనిస్టుపార్టీ మహాసభ డిసెంబరు 17, 18, 19 తారీఖులలో రామచంద్రపురంలో జరుగుతుంది ప్రతినిధులందరూ 17 వ తారీఖుపుదయం 11 గంటలకే రామచంద్రపురం చేరుకోవాలి.

◆ ◆ ◆

ఆంధ్రప్రదేశ్ యువజనసమాఖ్య ఆర్గనైజింగు కమిటీ సమావేశం, డిసెంబరు 4 వ తేదీన విజయవాడ గవర్నరుపేట, చెట్లబజారులోని శాస్త్రుగడ్డవారి మేడలో జరుగుతుంది. ప్రదేశ్ యువజన సదస్సుకు సంబంధించిన అతిముఖ్య విషయాలపై నిర్ణయాలు తీసుకోవలసి యున్నందున ఇదే నోటీసుగా భావించి సభ్యులందరు తప్పక హాజరు కావాలని ఆర్గనైజింగు కమిటీ కన్వీనరు శ్రీ వాసిరెడ్డి సత్యనారాయణ కోరుతున్నారు.

◆ ◆ ◆

సత్తెనపల్లితాలూకా కమ్యూనిస్టు కౌన్సిలు సమావేశం డిసెంబరు 6 వ తేదీ పగలు 2 గంటలనుండి 6 వ తేదీ వరకూ, రెంటపాళ్ళ గ్రామంలో జరుగుతుంది

తాలూకా కమ్యూనిస్టు కార్యవర్గ సమావేశం డిసెంబరు 4 వ తేదీ మధ్యాహ్నంనుండి రెంటపాళ్లలో జరుగుతుంది.

◆ ◆ ◆

ఒంగోలు తాలూకా కమ్యూనిస్టు కమిటీ సమావేశం ఈ నెల 4 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలనుండి ప్రారంభమౌతుంది

వర్గి

బోధన్‌తాలూకాలోని వర్గిగ్రామ కమ్యూనిస్టుశాఖ అధ్వర్యాన 19 వ తేదీన 16 మంది పార్టీసభ్యులు, సానుభూతిపరులు కలిసి 3 ఎకరముల వరిచేను కోసి, వచ్చిన మొత్తం రు 45/- లు. కమ్యూనిస్టుపార్టీకి నిధికి సమర్పించారు. ఈ గ్రామంలో పార్టీశాఖ యిటీవలనే యేర్పడినప్పటికీ, సభ్యులు తమ వ్యవసాయపనులు ఒత్తిడిలో వున్నప్పటికీ, ఎంతో ఉత్సాహంగా యీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారత జర్మన్ మిత్రమండలి

నెల్లూరు, నవంబరు 30

నెల్లూరు ఇండో జర్మన్ మిత్రమండలి అధ్వర్యాన నిన్న సాయంత్రం రామమూర్తిగారి అధ్యక్షతన సమావేశం జరిగింది. సమావేశానికి మూడు మంది హాజరైనారు. భారతదేశంలోని జర్మన్ డెమాక్రటిక్ రిపబ్లిక్ సాంస్కృతిక సలహాదారు డా॥ హెచ్. క్రాజర్ జర్మన్ డెమాక్రటిక్ రిపబ్లిక్‌వ్యాపార సమాచారోద్యోగి క్రిప్‌గార్లు ప్రసంగించారు.

కొలందొర్లు ఇండోజర్మన్ మిత్రమండలి నెల్లూరుశాఖ కార్యదర్శి శ్రీ కె. పురుషోత్తంరావు అతిథులను సభవారి కొరుకపరిచారు జర్మనీపట్ల భారతదేశంలో కొందరికి కొన్ని పొరపాటు అభిప్రాయాలున్నాయనీ, జర్మనీ ప్రజలనగానే యుద్ధాన్ని కోరేవారుగా అనుకుంటారనీ, అదిపొరపాటనీ, నేడు జర్మనీలో అత్యధిక ప్రజలు శాంతిని కోరుతున్నారనీ డా॥ క్రాజర్ అన్నారు. ముఖ్యంగా జర్మన్ డెమాక్రటిక్‌రిపబ్లిక్ ప్రభుత్వం యేర్పడినవిమ్మట అక్కడ భూస్వాముల ప్రాబల్యాన్ని తొలగించి దేశంలో భూసంస్కరణలు అమలు జరుపబడ్డాయని అన్నారు

తర్వాత రెండవ అతిథి మిస్టర్ క్రిప్ మాట్లాడుతూ యిలా అన్నారు:

రెండవ ప్రపంచయుద్ధం కలుగచేసిన నష్టాన్నుండి తాము కోలుకొని ముందుకు సాగేందుకు తమ ప్రజలు చూపిన ధీరత, త్యాగం అపూర్వం ప్రజాస్వామ్యం అక్షరాలా అమలు జరుగుతున్న మా దేశంలోని పద్ధతి చాలా సరిఅయినదని మేము భావిస్తున్నాం. దేశంలోని ప్రధాన రాజకీయ పక్షాలు సోషలిస్టు యూనిటీ పార్టీ, డెమాక్రటిక్ పార్టీ, రైతుసంఘాలు, ట్రేడ్‌యూనియన్లు, డెమాక్రటిక్ మహిళాసంఘాలు ఎన్నికలకు ముందు సమిష్టిగా చర్చించి ఏకాభిప్రాయానికి అభ్యర్థులను నిర్ణయించుకొంటాయి. ఫ్యాక్టరీలలోనూ, గ్రామాలలోనూ, బస్తీలలోనూ దీనిపై సంపూర్ణంగా చర్చలు జరిపి అత్యధిక సంఖ్యాకులు యే అభ్యర్థిని బలపరుస్తారో ఆ అభ్యర్థినే ఎన్నికలకు నిలబెడతారు.

అంతకు పూర్వంకూడ జర్మనీలో ప్రజాస్వామ్యం వుండేదనడానికి అనుకున్నా ఆ ప్రజాస్వామ్యం హిట్లరును అధికారంలోనికి రాకుండా ఆపలేకపోయింది. యుద్ధాన్ని నివారించలేకపోయింది కాని యిప్పుడు జర్మన్‌జాతి చాల గొప్పది అనే సిద్ధాంతానికి స్వస్తిచెప్పబడింది. విద్యార్థులకు, ప్రజలకు శాస్త్రీయ విజ్ఞానం యివ్వబడుతున్నది గాక, అంతర్జాతీయ వివాదాలు కూడ యుద్ధం, ఘర్షణ ద్వారా గాక సంప్రతింపుల, ఒడంబడికలద్వారానే పరిష్కారం చేసుకోవచ్చునని మా ప్రభుత్వం, ప్రజలు నమ్ముతున్నారు. కాబట్టి రెండు జర్మనీలు ఒకటైనట్లు మాత్రమున యుద్ధం వస్తుంది అనుకోడం పొరపాటు.

కిసాన్ సభ కేంద్ర కౌన్సిల్ సమావేశం

న్యూఢిల్లీ, నవంబరు 30

అఖిలభారత కిసాన్‌సభ కేంద్ర కౌన్సిల్ సమావేశం డిసెంబరు 19 న కిసాన్‌సభ కార్యాలయంలో జరుగుతుంది. సమావేశం 20, 21 తేదీలు కూడా వుంటుంది. సమావేశం ఎజెండాలో, కార్యదర్శి నివేదిక, ఆహారపరిస్థితిపైచర్చ, భూసంస్కరణల సమస్యపై చర్చ, కిసాన్‌సభ వార్షిక మహాసభ తేదీల నిర్ణయం మొదలగునవి వున్నాయి

శ్రీ మన్నెం నర్సిరెడ్డిగారి మరణానికి సంతాపం

హుజూర్‌నగర్, నవంబరు 26

శ్రీ మన్నెం నర్సిరెడ్డిగారు హుజూర్‌నగరు తాలూకా పెనిమ్ గ్రామంలో ఒక పేదరైతు కుటుంబంలో పుట్టినారు. ఆంధ్ర మహాసభ నాటినుండి కమ్యూనిస్టుపార్టీలో చేరి ఆ ప్రాంతంలో పేదప్రజలకు నాయకత్వంవహించి ఆ ప్రజలఅభిమానాన్ని చూరగొన్న నాయకుడు. శ్రీ నర్సిరెడ్డిగారి మరణానికితాలూకా కమిటీ గాఢ సంతాపం తెలియజేస్తూంది.

హుజూర్‌నగరు తాలూకా కమ్యూనిస్టు కౌన్సిలు సభ్యుడూ పెనిమ్ గ్రామ కమ్యూనిస్టుపార్టీశాఖ కార్యదర్శి అయిన శ్రీ మన్నెం నర్సిరెడ్డి ఈ మధ్యనే గర్భకాలంలో మరణించారు.

'ఎగువకాల్వ పూర్తిపథకాన్ని తృతీయ పంచవర్ష ప్రణాళిక లోనే అమలు జరపాలి'

కేంద్రప్రభుత్వం తుంగభద్ర ఎగువకాల్వ స్కీమును రు 21 కోట్ల నుండి రు 12 కోట్లకు తగ్గించాలనిచేసిన ప్రతిపాదనను ప్రదేశ్ జలవిద్యుత్ శాఖా మంత్రి శ్రీ కె వి. నరసింగరావు గారు వ్యతిరేకించి నందుకు అభినందనీయులు. కాని, మా శక్తికొద్ది ప్రయత్నించాం, కేంద్రం వినలేదు; మమ్ములను ఏంచేయమంటారు అని ప్రజలనుండి [illegible] మంత్రిగారు ప్రకటనలలో ఆగక, కేంద్రం మొత్తం స్కీమును ఆమోదించి దానిభారం అంగీకరించేటంత వరకూ ప్రదేశ్ ప్రభుత్వం గట్టిగా పోరాడాలని అభ్యర్థిస్తున్నాను — భవిష్యత్తులో మిగతా 9 కోట్లను ఈ స్కీముపై ఖర్చుపెట్టలేక పోతున్నామని కేంద్రం చూపెట్టే కారణం అర్థంలేదు. స్వతంత్రం వచ్చిననాటినుండి ధాన్యం దిగుమతి చేసుకొనేందుకు రు 1800 కోట్లకు పైగా ఖర్చుచేశాం. అలాంటప్పుడు స్వయంపోషకత్వం సాధించేందుకు తోడ్పడే ఈ స్కీముకు 9 కోట్ల స్వల్ప మొత్తం కూడా [illegible] వేయడం భావ్యమా? [illegible] ఈ మొత్తం ఖర్చుపెట్టడం న్యాయంకాదా? పైగా ఈ స్కీమువల్ల ప్రయోజనం పొందేది [illegible] నిజమైన క్షామపీడిత ప్రాంతం [illegible] వచ్చిన తర్వాతకూడా

◆ ◆ ◆

శ్రీ వై. ఈశ్వరరెడ్డి

ఎం. ఎల్ సి.

◆ ◆ ◆

ప్రతి సంవత్సరం ఈ ప్రాంతంలో ఏదో ఒక మూల క్షామం [illegible] వచ్చి [illegible] ఈ ప్రాంతపు ప్రజలు [illegible] తప్పకుండా ఈ 9 కోట్లు ఖర్చుపెట్టవలసిన అవసరం లేదా?

అంతేగాదు, కేంద్రం కోతకోసిన పథకం పూర్తి అయ్యేలాగా కనీసం [illegible] పనులు [illegible] ప్రస్తుతం [illegible] కోట్లు [illegible] కార్యక్రమాలకు ఎటువంటి ఖర్చుపెట్ట [illegible] పరిస్థితిలో [illegible] ఈ మొత్తం [illegible] పెట్టడం [illegible].

ఈ డబ్బు మొదటి ప్రణాళిక [illegible] పోల్చిచూస్తే చాలాస్వల్పమైనది. 2వ ప్రణాళికలో రు 4000 కోట్లు పైగా ఖర్చుపెట్టబడుతున్నది. 3వ ప్రణాళికలో రు. 6000 కోట్లకు [illegible] వుండదు. మనసేవుంటే, [illegible] కోట్ల రూపాయలలో [illegible] కోట్లు తీసి, కోత లేకుండా మొత్తం స్కీమును తృతీయ పంచవర్ష ప్రణాళిక [illegible] పూర్తిచేయడానికి [illegible] కాదు. ప్రస్తుతం ఆమోదించిన దానికంటే, ఇప్పటి నుండి సంవత్సరం 1 కోటి రూపాయలు అదనంగా ఖర్చుపెట్టినా 3వ పంచవర్ష ప్రణాళికాగడువులోపలనే మొత్తం స్కీము పూర్తి కాగలదు. కేంద్ర ప్రభుత్వం దూరదృష్టితోను, [illegible] మొత్తానికి అంగీకరించి [illegible] కోతపెట్టిన ఫలితంగా మిగిలిపోయిన బళ్ళారి జిల్లాలోని 42 వేల ఎకరములు, అనంతపురం జిల్లాలోని 73 వేల ఎకరములు, కడపజిల్లాలోని 92 వేల ఎకరముల [illegible] రాగలవు. ఏ జిల్లా ప్రజలకు అన్యాయం జరగకుండా వారి [illegible] అందరి తృప్తి [illegible].

ఏ విధంగా చూసినా, డబ్బు సాకు [illegible] చిత్తశుద్ధి [illegible] రాయలసీమ ప్రజలు [illegible] ప్రాంత ప్రజల విశ్వాసం [illegible] కాబట్టి కేంద్రము తన నిర్ణయాన్ని మార్చుకొని, ఎగువ కాల్వ పూర్తి పథకాన్ని ఆమోదించి, తృతీయ పంచవర్ష ప్రణాళికా గడువు లోపలనే అమలు జరపాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

పనివారిపై నెల్లూరు హోటల్ యజమానుల కసి

నెల్లూరు, నవంబరు 29

నెల్లూరుపట్టణ హోటలుపనివాళ్ళ యూనియన్ కార్యవర్గ సమావేశం నిన్నరాత్రి యూనియన్ అధ్యక్షులు శ్రీ వి. అనంతాచార్యులుగారి అధ్యక్షతన జరిగింది. నెల్లూరులో హోటలు పనివాళ్ళ యూనియన్ స్థాపించిన తర్వాత యేర్పడిన పరిస్థితులనుగూర్చి చర్చించారు.

కేవలం యూనియన్ స్థాపించినందుకే హోటలు యజమానులు ఓర్వలేక చీటికి మాటికీ కార్మికులను పనినుండి నిల్పివేయడం, అదే మనుష్యులచేత కార్మికులను కొట్టించడం జరుగుతున్నది.

ఏ హోటలులోనూ ఫ్యాక్టరీచట్టం అమలు జరపడంలేదు. 10 గంటల నుండి 12 గంటలవరకూ హోటళ్ళలో కార్మికులచే పనిచేయించుకుంటున్నారు. కారాంతపు సెలవు దినపు ఫ్యాక్టరీయాక్టు ప్రకారం యివ్వవలసిన సెలవుకూడా యివ్వడంలేదు. పెద్ద హోటళ్ళవారు మంచి లాభాలు సంపాదిస్తున్నారు. కాని భోజనం యిచ్చిన పాపాన పోవడంలేదు. స్వల్పమైన జీతాలు, లేదా యినస్పెక్టర్ల హోటళ్ళ యజమానులే పూర్తిగా సహాయపడుతుంటారు. ఇటీవల రమణవిలాస్ హోటలు యజమాని నాగభూషణం, మధ్య అను యిద్దరు పనివాళ్ళను నిల్పివేశారు. పార్థసారధి అను పనివాడుకొట్టారు. తమ రెండవ హోటలు ప్రాంతంలో అప్పన్ అను కార్మికుని తొలగించారు. తమ యజమాన్యానికే న్యాయస్థానం మూడవ హోటలు గోకుల బృందావన్‌లో టి. కాశీ మూర్తి, గణేష్, పలని అను ముగ్గురు కార్మికులను పనినుండి నిల్పివేశారు. రమణవిలాస్‌లో శ్రీధర్ అను కార్మికుడు కాలుజారి క్రిందపడి దెబ్బ తగిలితే టిఫిన్ కూడా యివ్వకుండా బయటికి తరిమారు. ఈవిధంగా పనివాళ్ళను అనేక బాధలకు గురిచేస్తున్నారు. డిశంబరు 10 నుండి రమణ విలాస్ ప్రారంభం మూసివేస్తున్నామంటూ కార్మికు లందరికీ నోటీసులు యిచ్చారు.

ఈ పరిస్థితులన్నీ యూనియన్ కార్యవర్గం చర్చించింది. తగాదాలు, సమస్యలు లేకుండాచేసి సామరస్యంగా పోవాలని యూనియన్ ఎంతోకృషి చేస్తున్నా హోటలు యజమానులు కుంటుంగా యేర్పడి కార్మికులను వేధిస్తున్నారు. ఈవిషయాలన్నీ హోటలు ప్రొప్రయిటర్లతో మాట్లాడి ఒకరి కొకరి అభిప్రాయాలు చెప్పుకొని తేలును కాని సామరస్యంగా పోవడానికి ఒక సమావేశం యేర్పాటు చేయవలసిందిగా హోటలు యజమానులను కోరుతూ యూనియన్ కార్యవర్గం తీర్మానించింది. ఐక్యంగా వుండాలని కార్మికులను హెచ్చరించింది.

సిలికాసిస్ జబ్బుతో ఇద్దరు కార్మికుల మృతి

గూడూరు, నవంబరు 28

క్రిష్ణామైనింగ్ కంపెనీవారి పల్లి మిట్ట మైకా గనిలో 8 ఏళ్ళ సంవత్సరాలుగా పని చేస్తున్న శ్రీ పంచె భూడి వెంకటస్వామి సిలికాసిస్ జబ్బుతో యీనెల 21వ తేదీ గూడూరు తాలూకా చెన్నూరు గ్రామములో చనిపోయాడు.

ఇదేవిధంగా కలిచేడు మాదిక యికాం మైకా గనిలో 12 ఏళ్ళుగా పనిచేస్తున్న శ్రీ అచ్చి వెంగయ్య జబ్బుచేసి నిలబడిపోయాడు, ఈనెల 24వ తేదీన సిలికాసిస్ జబ్బుతో మరణించాడు. భార్య కూడా ఈ జబ్బుతోనే బాధపడుతూ మంచమెక్కినది. భర్త చనిపోవడం భార్య మంచ మెక్కడంతో వీరిబిడ్డలు అలమటిస్తున్నారు.

ఆంధ్ర ప్రభుత్వం సిలికాసిస్ జబ్బుతో బాధపడే కేసులను 3 సంవత్సరాలనుంచి విచారించక మూలపెట్టడంతో సిలికాసిస్ జబ్బుతో చనిపోయే కార్మిక కుటుంబాలు బాధపడుతూ యున్నవి.

నజీరియా కంపెనీ యజమాని చట్ట వ్యతిరేక చర్యలు

నెల్లూరు, నవంబరు 28

నజీరియా మోటారు సర్వీసు మేనేజ్‌మెంటుకు నెల్లూరు జిల్లా మోటారు లేబర్ యూనియన్‌కు వచ్చిన వివాదాన్ని పరిష్కరించు కొని ప్రభుత్వం హైదరాబాద్‌లోని పారిశ్రామిక న్యాయస్థానమును పరిష్కరించమని కోరింది. రెండు జతల దుస్తులను ఆరుమాసములకు ఒక పర్యాయము యివ్వవలెన్ని, ఆ దుస్తులకు చాకలి అలవెన్సు నెలకు 0-12-0లు యివ్వమని, 1957 సంవత్సరము ఫిబ్రవరి 25వ తారీఖున ఒక అవార్డును ఆంధ్రప్రదేశ్ గెజెట్‌లో ప్రచురించింది. ఇప్పటికి ఒకసారి దుస్తులు యిచ్చినారు. సంవత్సరము దాటి రెండవ సంవత్సరము జరిగినప్పటికీ యింతవరకు దుస్తులు యివ్వలేదు యజమానిని కార్మిక నాయకులు ఎన్ని పర్యాయములు కలుసుకున్నప్పటికిని దుస్తులు యివ్వడము యజమాని మానుకొనుమన్నారు. లేదు కార్మికులు సమ్మెచేయుటకు సిద్ధముఅవుతున్నారు. పైయజమానిపై ప్రభుత్వము కఠినచర్యను తీసుకో వలసినదిగా జిల్లా మోటారు లేబరు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ వేలమూరు శ్రీనివాసరెడ్డి కోరుతున్నారు.

కొడవలూరు రైసు మిల్లులో అక్రమాలు

కొడవలూరు, నవంబరు 28

నెల్లూరుజిల్లా కొడవలూరులో రైస్‌మిల్లు యజమానులు కార్మికులను పనినుండి తొలగించివేస్తున్నారు. వాళ్ళయిష్టం వచ్చినవాళ్ని పెట్టుకోవడం జరుగుతున్నది. ఒక స్త్రీ గర్భిణిగ వున్నదని పాతకాలపుఖూలి ఆమెను పనిలోనుండి తొలగించారు మిల్లులోని గోడగడియారాన్ని వెనక్కు త్రిప్పుతున్నట్లు కూడా తెలుస్తున్నది. ప్రభుత్వం చేసిన వేతనాల చట్టాన్ని అమలుజరపమని కోరితే యజమానులు అదట్టాన్ని వ్యతిరేకించుచున్నారు. పైవిషయాలు లేబరు ఆఫీసరువారికి తెలియజేసినా ఇంతవరకు విచారణ జరపలేదు.

ఆదిలాబాద్ తాలూకాలో పైర్లు పూర్తిగా నష్టం

శిస్తు, తక్కావీ వసూళ్ల నిలుపుదలకై అభ్యర్థన

ఆదిలాబాద్, నవంబరు 30

ఆదిలాబాదు తాలూకాలో ఈ సంవత్సరం వరదల్లో 10 వేల పత్తి పంట కొట్టుకొనిపోయింది. ఈ నెల 23వ తేదీనుండి వచ్చిన వర్షాలలో జొన్న మొదలగు యితర పంటలు కూడ పూర్తిగా దెబ్బతిన్నాయి.

ఇలా పంటలు పూర్తిగా నష్టపడినందువల్ల రైతులు పడుతున్న యిబ్బందులు దృష్టిలోపెట్టుకొని శిస్తులు తక్కావీలు వసూళ్ళను ప్రభుత్వం ఆపివేయాలని ఆదిలాబాదు తాలూకా కమ్యూనిస్టు పార్టీ కార్యదర్శి శ్రీ జక్కుల నారాయణ నేడొక పత్రికా ప్రకటన చేశారు.

చౌడువాడలో వరదవల్ల పొలాలకు నష్టం

చౌడువాడ, నవంబరు 30

అనకాపల్లి తాలూకా చౌడువాడ గ్రామంలో వరదలవల్ల మునిగిపోయిన పంటపొలాలకు పూర్తిరెమిషన్ యివ్వాలని, ప్రభుత్వరుణాలు, శిస్తు బకాయిలు ఈ సంవత్సరం వసూలుచేయకుండా ఆపాలని ప్రభుత్వాన్ని కోరుతూ నవంబరు 25వ తేదీ యిక్కడ జరిగిన బహిరంగసభలో తీర్మానించారు.

పొడవరంనుండి చౌడువాడ మీదుగా పెర్గుతున్న దప్పులలో పెద్దబ్బలు కేటుకమింప తార్జీ వసూలు చేస్తున్నారని, వసూల ఈ అన్యాయాలు జరగకుండా వెంటనే చర్యతీసుకోవాలని మరొక తీర్మానం చేశారు.

పాల్వంచ తాలూకా కమ్యూనిస్టు కమిటీ

కొత్తగూడెం, నవంబరు 28

ఖమ్మంజిల్లా పాల్వంచ తాలూకా కమ్యూనిస్టుపార్టీ తృతీయమహాసభలో యిరవై ముగ్గురుతో తాలూకా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకొనబడినది. శ్రీ రేగళ్ళ దశ్నారెడ్డిని తాలూకా కమిటీ కార్యదర్శిగా ఎన్నుకొన్నారు.

చిత్తూరుజిల్లా కేంద్రం తిరుపతికి మార్పు?

చిత్తూరు, నవంబరు 30

చిత్తూరుజిల్లా కేంద్రమును చిత్తూరు నుండి తిరుపతికి మార్చుటకు ప్రయత్నాలు జరుగుతున్నవనే వదంతులు నిజమని యిప్పుడు తెలుస్తోంది. అతి త్వరలో జిల్లా కలెక్టరు కార్యాలయములోని అన్నిసెక్షన్లు, టిభ్ర శాఖను, జిల్లా పోలీసు సూపరింటెండెంటు కార్యాలయము, రిజర్వు పోలీసు దళము, ఎస్. ఎ. పి దళము లను తిరుపతికి తరలించే ఏర్పాట్లు చేయమని కలెక్టరును రాష్ట్ర ప్రభుత్వము ఆదేశించినట్లు విశ్వసనీయ వర్గాలద్వారా రూఢిగా తెలుస్తోంది. ఇంతటితో ఆగక క్రమేణా జిల్లా కోర్టులు తదితర జిల్లా కార్యాలయము లన్నిటిని తిరుపతికి తరలించుటకు నిశ్చయించుకొనబడినదని కూడ రూఢిగా తె

తొండ గ్రామంలో రాత్రిపాఠశాల

హైదరాబాద్, నవంబరు 26

సూర్యాపేటతాలూకా తొండ గ్రామములో గ్రామాభివృద్ధిసంఘం ఆధ్వర్యాన ఈ నెల 21న రాత్రి పాఠశాల ప్రారంభించారు. ఈపాఠశాలలో 50 మంది యువకులు చదువుచున్నారు. వైరెడ్డి నర్సింహారెడ్డిగారిని పంతులుగా నియమించారు.

సాయంత్రం 6 గంటలకు పెద్ద ఊరేగింపు తీసి ఆ పాఠశాలపైన ఒకవైపు రైతుసంఘం జండా, ఒకవైపు జాతీయజండా ఎగురవేసి, అడ్లూరి సత్యనారాయణగారి అధ్యక్షతన బహిరంగసభ చేశారు.

గ్రామ అభివృద్ధిసంఘ కార్యదర్శి యస్. రంగయ్య మాట్లాడుచూ మన గ్రామ అభివృద్ధికి, మన విజ్ఞానాభివృద్ధికి యీ పాఠశాల ఎంతో ఉపయోగము గాబట్టి దీనిని సక్రమంగా నడుపుకోవాలని, యీ పాఠశాలలో చదువుకునేవారు చాల పేదవారు గాన ప్రభుత్వము తగిన సహాయం చేయాలని, యింకను గ్రామప్రజలుకూడా సహాయపడవలెనని కోరారు.

భువనగిరిలో ఎరువుల కొరత

భువనగిరి, నవంబరు 30

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, రబ్బీకాని పంటల అభివృద్ధి గురించి ప్రతి రైతుకు 50 రూపాయలవరకు అప్పుగా ఎరువులు యిస్తామని ప్రకటించిన తర్వాత తాలూకాలోని పంటలాది రైతులు దరఖాస్తులు పెట్టుకున్నారు. కాని భువనగిరి వ్యవసాయ గోడౌనులో అమోనియా మాత్రమే వుందని అధికారులు అంటున్నారు. ఈ ఎరువువల్ల పైరు పెరుగుతుంది గాని కంకి వేయదు కంకివేయుటకు అవసరమైన ఎరువులు సూపర్, యూరియా, అమోనియం సైట్రేటు మున్నగు ఎరువులు లేవు వెంటనే తాలూకాలోని రైతాంగానికి అవసరమైన ఎరువులను అందించాలని తాలూకాలోని రైతాంగం ఆందోళన చేస్తోంది.

రాజకీయవిభేదాలతోనిమిత్తం లేకుండా బ్లాక్ అధ్యక్ష ఉపాధ్యక్ష ఎన్నికలు

మునుగూరు, నవంబరు 30

మునుగూరు బ్లాక్ కమిటీ ప్రథమ సమావేశం నవంబరు 27వ తేదీన శ్రీ పాటిబండ్ల శ్రీరామమూర్తిగారి అధ్యక్షతన జరిగింది. బ్లాక్ కమిటీ అధ్యక్షులుగా శ్రీ దాసరి వెంకట సుబ్బయ్యగారిని, ఉపాధ్యక్షులుగా శ్రీ అక్కినేని సత్యనారాయణగారిని ఈ సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్ను ఎన్నుకొన్నారు.

శ్రీ దాసరి వెంకటసుబ్బయ్యగారు రాష్ట్ర కాంగ్రెసు కమిటీ మాజీ సభ్యులు. వీరు చాలాకాలం జిల్లా బోర్డు సభ్యులుగాకూడా పనిచేశారు

శ్రీ అక్కినేని సత్యనారాయణ గారు మునుగోడు తాలూకా కమ్యూనిస్టు సమితి సభ్యులు. 1955వ సంవత్సరంలో తాలూకాలో జరిగిన పోటీలో ప్రథమబహుమతిపొందారు

రాజకీయ విభేదాలను పాటించకుండా బ్లాకు ఏరియా అభివృద్ధికి అధ్యక్ష ఉపాధ్యక్షులు, సభ్యులు కలిసి పనిచేయగలరన్న ఆశాభావం వ్యక్తం చేస్తూ బ్లాకు కమిటీ సభ్యులు శ్రీయుతులు అక్కినేని అచ్యుత రామయ్య, దాసరి నాగభూషణరావు, పాటిబండ్ల శ్రీరామమూర్తిగార్లు ప్రసంగించారు.

20వ తేదీన జరిగిన బ్లాకు కమిటీ సమావేశంలో 1959 ఏప్రిల్ వరకు వివిధ అభివృద్ధి కార్యక్రమాల బడ్జెట్‌ను ఆమోదించారు.

గుడివాడ ఛైర్మన్ వైఖరికి నిరసన

గుడివాడ, నవంబరు 28

గుడివాడ మునిసిపల్ ఛైర్మన్ ఈనెల 17వ తేదీన జరిగిన సమావేశంలో, సభ్యులు అడిగిన ప్రశ్నలకు నిరంకుశమైన సమాధానాలిచ్చారు. ఇందుకు అభ్యుదయ సభ్యులు నిరసన తెలియజేశారు.

డాక్టరు ఎస్. శ్రీరాములాచారిగారు ఛైర్మన్ వైఖరిని నిరసిస్తూ వాయిదా తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. పాలకవర్గ పార్టీకి నాయకులు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు అయిన శ్రీ కవాకి సత్యనారాయణరావు, అధ్యక్ష ఆసనం యిచ్చిన మొత్తం 24 మంది తీర్మానాన్ని బలపర్చారు. అభ్యుదయులు తీర్మానానికి అనుకూలంగా ఓటుచేయగా కౌన్సిల్ సమావేశం వాయిదా వేయబడింది.

రేపల్లె తాలూకా యువజన సమావేశం

రేపల్లె, నవంబరు 28

రేపల్లె తాలూకా యువజన సంఘ కార్యవర్గ సమావేశం ఈ నెల 27వ తేదీ శ్రీ నర్రా వెంకటేశ్వరరావు అధ్యక్షతను జరిగింది. ప్రతి కార్యవర్గ సభ్యుడు రు. 10 లకు తక్కువ లేకుండా వసూలుచేసి సంఘ నిధికి డిసెంబరు ఆఖరు వారంలోగా జమ కట్టాలని నిర్ణయించారు.

వైస్లాబ్ కంగానికి శ్రీ బి హెచ్. వెంకటేశ్వరరావుగారు అధ్యక్షుడుగా మరోవలుగురితో ఒక ఉపసంఘాన్ని ఎన్నుకొన్నారు.

తాలూకా యువజనసంఘ కార్యాలయాన్ని రేపల్లెలో వుంచాలని నిర్ణయించారు.

వ్యవసాయకార్మికసంఘానికి పెండ్లి కానుక

కృష్ణాజిల్లా కాకరం గ్రామ కాపు రస్థుడు కుమ్మల వెంకటేశ్వరరావు, యాలమర్రు కామురమ్మగారుల వివాహ కృష్ణమ్మగార్ల వివాహ సందర్భంలో కైకలూరు తాలూకా వ్యవసాయ కార్మిక సంఘానికి రు. 5 లు విరాళమిచ్చారు.

అధికవర్షాలవల్ల పొగ తోటలు నష్టపడిన రైతులు

◆ ◆ ◆

అప్పు సౌకర్యం కలిగించాలని బాపట్ల తాలూకా కమ్యూనిస్టు మహాసభ విజ్ఞప్తి

బాపట్ల, నవంబరు 28

బాపట్ల తాలూకాలో అధికవర్షాల వల్ల పొగతోటలు నష్టపడిన రైతులు తిరిగి నాట్లు వేయడానికి అప్పు సౌకర్యం కలిగించాలని కోరుతూ తాలూకా 5వ కమ్యూనిస్టుపార్టీ మహాసభలో తీర్మానించారు.

ఈ మహాసభ నవంబరు 24, 25 తేదీలలో కర్లపాలెంలో గ్రామంలో జరిగింది. 41 గ్రామాలనుండి పెంకన 124 మంది ప్రతినిధులు సభకు హాజరయ్యారు. జిల్లా కమ్యూనిస్టు నాయకులు శ్రీ కొల్లా వెంకయ్య, శ్రీ కొరటాల సత్యనారాయణగార్లు పాల్గొన్నారు. సభకు శ్రీ బొద్దు కమలయ్య, బండి వెంకటేశ్వర్లు, అంబోతుల నారాయణగార్లను అధ్యక్షవర్గంగా ఎన్నుకున్నారు. తాలూకా కమిటీ కార్యదర్శి శ్రీ మట్లా వెంకట సుబ్బయ్యగారు గత కార్యకలాపాల రిపోర్టును ప్రవేశపెట్టి వివరించారు. ప్రతినిధులు రిపోర్టును సమగ్రంగా చర్చించి కొద్ది సవరణలతో నివేదికను ఏకగ్రీవంగా ఆమోదించారు.

తరువాత 31 మందితో తాలూకా కౌన్సిలును ఎన్నుకున్నారు. శ్రీయుతులు మానం రామారావు, మట్లా వెంకటసుబ్బయ్య, బొద్దు కమలయ్య గార్లను సెక్రటేరియట్ గాను, శ్రీ మానం రామారావుగారిని కార్యదర్శి గాను ఎన్నుకున్నారు. ఈ దిగువ వారిని కార్యవర్గంగా ఎన్నుకున్నారు

శ్రీయుతులు ఖాద్దు కృపానందం, అళ్ళ రామయ్య, బండి వెంకటేశ్వర్లు, అవుల వెంకటేశ్వర్లు, చేకూరి నాగయ్య, గోపరాజు, టి నారాయణ.

ఆంధ్ర ప్రభుత్వం తెచ్చిన నూతన బంజరు జి. ఓ. ను సవరించి, సాగు చేసుకొంటున్న వారికి 5½ ఎకరాలు పట్టా యివ్వాలని, క్రొత్తగా భూమి లేనివారికి పట్టా యిచ్చే సందర్భంలో ఒక ఎకరం పట్టా యివ్వాలని తీర్మానించారు. అప్పారావుపంట ప్రాజెక్టు మూడవ పీజన్ తొలగించాలని, నరసింహ హైలెవల్ ఛానలు నమస్కరించేలా పాటించాలని మరో రెండు తీర్మానాలు చేశారు.

25వ తేదీ సాయంత్రం 200 మందితో ఊరేగింపు జరిగింది. బహిరంగసభకు శ్రీ కోటు సుబ్బారావు గారు అధ్యక్షత వహించారు. శ్రీ కొరటాల సత్యనారాయణ, కొల్లా వెంకయ్య, నాగర్లమూడి లక్ష్మీనారాయణ, యస్. వెంకటస్వామి గార్లు ఉపన్యసించారు.

మానవరం ఉత్తరంగా ఖండపాడు యుద్ధం బుర్రకథ చెప్పారు.

కమ్యూనిస్టుపార్టీ నిధికి వరి కోతలు

గన్నవరం, నవంబరు 30

కృష్ణాజిల్లా గన్నవరం తాలూకా బుద్ధవరం — [illegible] గ్రామాల ఉప్పరపేట రైతుకూలీలు 140మంది 18 ఎకరాలు వరికోతకోసి 6 ఎకరాల కట్టికుప్పవేసి, తద్వారా వచ్చిన రు. 175 లు, రెండవకట్టుగా పార్టీనిధికి సమర్పించారు.

దావాజిగూడెం బుద్ధవరం గ్రామాల హరిజనవాడ వ్యవసాయ కూలీలు 3వ జట్టుగా 50 మంది 5½ ఎకరాలు వరికోతకోసి రూ. 38 లు కమ్యూనిస్టుపార్టీ నిధికి సమర్పించారు.

పెదసనగల్లు

దివితాలూకా పెదసనగల్లులో 62 మంది 5 ఎకరాలు వరికోతకోసి కూలికింద వచ్చిన రు 50 లు కమ్యూనిస్టుపార్టీకి, రు 25లు కూలి సంఘానికి విరాళంగా ఇచ్చారు.

చించినాడ

పశ్చిమ గోదావరిజిల్లా నర్సాపురం తాలూకా చించినాడ గ్రామ కమ్యూనిస్టుకమిటీ నాయకత్వాన 30 మంది పురుషులు, 68 మంది స్త్రీలు (వ్యవసాయ కూలీలు, కమ్యూనిస్టు పార్టీ సభ్యులూ) 17 ఎకరాల వరికోత కోసి కూలికింద వచ్చిన రు 180 లు కమ్యూనిస్టుపార్టీకి విరాళంగా యిచ్చారు.

చెరుకుపల్లి

రేపల్లె తాలూకా చెరుకుపల్లిలో ఈనెల 25వ తేదీన యువజన కార్యకర్తలసమావేశంజరిగింది. శ్రీయుతులు కొల్లిపర నరసింహారావు అధ్యక్షులుగా, ఎం. శ్రీరామమూర్తి ఉపాధ్యక్షులుగా, వీరయ్య కార్యదర్శిగా, ఎస్. రామకోటయ్య సహాకార్యదర్శి ఆర్గనైజింగ్ కమిటీని ఎన్నుకున్నారు.

అశ్వపురం

బూర్గంపాడు తాలూకా అశ్వపురం గ్రామములో యీ రోజున 49 మంది కమ్యూనిస్టుపార్టీ సభ్యులు, సాను భూతి పరులు కలసి వరికోసి నాల్గు బస్తాల ధాన్యం కమ్యూనిస్టు పార్టీకి సమర్పించారు.

లేఖలు

పంచాయితీ ఆఫీసరు అధికార మదాంధత

మహాశయా,

కావలి తాలూకా కోవూరుపల్లి గ్రామ పంచాయితీకి మహిళా అభ్యర్థి ఎన్నిక నవంబరు 21న జరిగింది. ఈ ఎన్నికలో మొదటినుండి పంచాయితీ ఆఫీసరు ఒకపక్షం వహించి పనిచేస్తూ వచ్చాడు. శ్రీ ఎన్నికను లాటరీ ద్వారా నిర్ణయించడములో ఆ పక్షానికి అనుకూల పరిస్థితులు సృష్టించాడు. రెండు కాగితములు తీసికొని ఆ రెండు కాగితములలో ఒక దానిలో మేము ప్రతిపాదించిన మహిళా అభ్యర్థిని పేరు వ్రాయడిలేదో మాకు చూపించకుండానే చీట్లు తయారు చేశాడు. వాటి మడతల్లోకూడ ఒక రకమైన గుర్తులుపెట్టి టేబులుపైవుంచి ఆచీట్లలో తనకు అనుకూల పక్షమైన అభ్యర్థిని చీటిని ముందుగానెట్టి ఒక అమ్మాయిచేత ఆ చీటిని యెత్తించాడు. ఈ చీటినికూడా మాకు చూపించకుండానే మా ప్రత్యర్థుల అభ్యర్థిని గెలిచినట్లు ప్రకటించాడు. ఇది కేవలము అన్యాయము, ఈ లాటరీ రహస్యముగా ఎందుకు జరపలేదని, చీట్లపై వ్రాసిన పేర్లు, ఆ తర్వాత ఎత్తిన చీటిని సైతం మాకు ఎందుకు చూపలేదని ఆఫీసరును మేము ప్రశ్నించిన ప్పుడు "అది నా యిష్టము, మీకు ప్రశ్నించే హక్కులేదు" అని మొండిగా జవాబు చెప్పాడు. పైపెచ్చు అంతటితో ఆగక "మీమాటలు వెంటనే ఉపసంహరించుకోండి, నా ఆఫీసరుకు తెలియపరచి, మాల్లో నీటు అక్కరలేదు పోండి" అంటూ "ఒకవేళ మీ తరఫున వ్యక్తి ప్రెసిడెంటు అయితే ఎవరైనా ఆఫీసరువస్తే మీ మాలపాలెములు వచ్చి మీతో పరిసమానము గా మార్పించడం సాధ్యమేనా? అసలు మీ యిండ్లలో భోజనంచేసి వీలు పడదుగదా" అని ఎదురు ప్రశ్న వేశాడు.

వెంటనే పంచాయితీ ఆఫీసర్ పక్షపాత వైఖరికి మేము అసమ్మతి తెలుపుతూ బయటికి వచ్చివేశాము

ప్రభుత్వం కార్యకారిగాను తటస్థులుగాను ప్రవర్తించవలసిన పంచాయితీ అధికారిపై తక్షణం తగుచర్యలు తీసుకొని యిప్పటి అక్రమపు మహిళా అభ్యర్థిని ఎన్నికను రద్దుపరచి క్రొత్తగా ఎన్నికలను జరిపించవలసిందిగా కోరుచున్నాము.

పైడిపాటి సుబ్బారామయ్య,
యెలిచెర్ల వెంకటేశ్వర్లు,
పంగోలు రాఘవులు,
(పంచాయితీబోర్డు మెంబర్లు)
కోవూరుపల్లె గ్రామం, కావలితాలూకా

హైవేస్‌శాఖ సీనియారిటీ లిస్టులు

హైవేస్ శాఖలో పని చేస్తున్న 150 మంది డ్రైవర్లను, 150 మంది క్లీనర్లను ప్రభుత్వం ఖాయంచేయ మద్దేశించినట్లు, అందుకుగాను తగు సలహాలు పంపవలసిందని ప్రభుత్వం నాల్గైదు నెలలో చీఫ్ ఇంజనీరుగారిని ఆదేశించింది. దానిపై చీఫ్ ఇంజనీరుగారు నవంబరు నెలలో ఒక మెమోద్వారా రాష్ట్రంలోని సూపరింటెండింగ్ యింజనీయర్లను ఆదేశించారు.

దీనిపై డివిజనల్ యింజనీయర్లు తమ తమ డివిజన్లలో సీనియారిటీ లిస్టులను తయారు చేస్తున్నారు. ఆ లిస్టు తయారు చేయడంలో అనేక అవకతవకలు జరుగుతున్నాయి. లోగడజరిగిన అక్రమ బదిలీలు, అక్రమ తొలగింపులు తగ్గింపులను గురించి యూనియన్ యిప్పటికే పర్యాయ ఆయా డివిజనల్ యింజనీయర్ల దృష్టికి తెచ్చింది. వాటన్నింటిని తప్పుతప్పు లిస్టులను తయారుచేస్తున్నారుకూడా! ఉదాహరణకు ఒక్క కృష్ణాడివిజన్‌లోనే ఇలాంటిఅవకతవకలు అన్నాయని తెలువుచేసినా వాటిని ఏమాత్రం ఖాతరుచేయకుండా వారి పనిని కొనసాగిస్తున్నారు.

ఈనాటివరకు ఏఒక్క డివిజన్ లోనూ సర్వీసురోల్సు పూర్తిగా తయారుకాలేదు. ఈలోపం వలననే ఎవరు జూనియర్, ఎవరు సీనియర్ అనునది తెలియుటం లేదు. లోగడ జరిగిన అవకతవక పనులన్నింటికి ఇదే ముఖ్యకారణం. అసలు సర్వీసురోల్సు పూర్తి చేద్దామనే ఉద్దేశ్యమున్నట్లు లేదు యింజనీయర్లకు.

ఇప్పుడు ప్రభుత్వం ఉద్దేశించిన 150 మంది డ్రైవర్లు, 150 మంది క్లీనర్లను ఖాయంచేయాలంటే రాష్ట్ర చీఫ్ యింజనీయరు, ప్రభుత్వం రాష్ట్రంలోని అందరి, అన్ని తరగతుల పనివారి సర్వీసురోల్సు ఈనాటివరకు పూర్తిచేయాలని, అలా పూర్తిచేసిన తర్వాత పైన చెప్పినవారి వినయంలో వారి వారి అపాయింట్‌మెంటుఆర్డర్లు, అనగా డిపార్టుమెంటులో చేరిన తేదీని వారికి తెలియపర్చిన తేదీలో పోల్చి, సక్రమమైన మాదిరిగానే లిస్టు తయారు చేయాలని ఆదేశించాలి.

తర్వాత రెండో విషయమేమంటే డ్రైవర్లు, క్లీనర్లు మొదలగువారి టి ఎ. బిల్లులను మూడునాలుగు నెలలుగా పంపకున్నారు. ఈ పాతకాలపు రాకట మార్చిలో తిరిగి వచ్చిన టి ఎ. బిల్లులు ఆ కేసం ఆఫీసుల్లో అఫీసులలో చెక్కరు వున్నాయి. ఆ బిల్లులు పనివాళ్ళ యూనియన్ ప్రతినిధులుగాని అడిగితే మాకు సరానింపంపలేదని, అందుకు అవి వ్యాపకాలవని, కేవలం దూర్వానుకే అని అంటున్నారు.

కాని ఇటీవల ఒక కేసులో ఈ విషయాన్ని గురించి ఈ డివిజన్‌లో పరిశీలించగా తేలిన స్వారస్యం చూడండి. ఒక డ్రైవర్లు గత సంవత్సరం టి. ఎ. బిల్లులను ఆఫీసుకు పంపారు. దానిపై ఆ సెక్షను సూపర్‌వైజరు దీనికి జతపరచిన సర్టిఫికెట్లను చదివి, సంతకము చేసి ఆఫీసుకు పంపారు అప్పటికి 8 నెలలుపైగా ఆ ఆఫీసులో అట్టిపెట్టుకొని, తిరిగి అవి ఎలా తిరిగివచ్చాయంటే డ్రైవరు సకాలంలో బిల్లులు పంపలేదని డివిజనల్ యింజనీరింగ్ అధికారివారు వ్రాశారు. దానిపై డివిజనల్ యింజనీయరు సంతకం చేశారు.

కనుక అన్ని డివిజనుల అన్ని సెక్షనులలోను ఆ విధంగా వున్న టి. ఎ. బిల్లులను కృష్ణా డివిజన్ ఇంజనీయరు అన్నింటిని తెప్పించి, పరిశీలించి వారి బిల్లు లన్నింటిని ప్యాసుచేయవలసిందిగా కోరుతున్నాను.

కె. గోపాలకృష్ణమూర్తి.
ఆర్గనైజింగ్ సెక్రెటరీ

రైసు మిల్లు కార్మిక పరిస్థితుల పరిశీలన

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రైసు మిల్లు కార్మికుల పరిశీలనకై త్రైపాక్షిక కమిటీని వేసింది. ఆ కమిటీవారు, ప్యాక్టరీ కార్మికుల సమస్యలనుకూడా కమిటీ అర్థం చేసుకోవలసియున్నది. ఆంధ్రలో గుడివాడ కూడా రైసుమిల్లు పరిశ్రమకు ఒక పెద్ద కేంద్రంగా వుంటోంది. కాన మా కార్మికుల సమస్యల పరిశీలనకై గుడివాడనుంచి ఒక మెంబరును త్రైపాక్షిక కమిటీలో వేయాలని ప్రభుత్వంవారిని కోరుతున్నాము.

పసుమూరి వీరరాఘవయ్య,
గుడివాడ డివిజనల్ ఫ్యాక్టరీ వర్కర్సు యూనియన్.

పోస్టాఫీసు మార్పువల్ల ఇబ్బందులు

ఒంగోలు తాలూకా ఏడుగుండ్ల పాడు ఇదివరలో బ్రాంచిగా వుండేది. ఇప్పుడు దానిని పెద్ద కొత్తపల్లి పోస్టుగా మార్చారు. అందువల్ల మాకు సక్రమంగా ఉత్తరాలు బట్వాడా కావటంలేదు. విలువైన ఉత్తరాలైతే బట్వాడా అవుతున్నవి. మిగతావి అసలు యింటికిచేరాక పంపించటంలేదు. మాకు కొత్తపల్లికి మధ్యలో వాగొకటి వున్నది. ఏమాత్రం వర్షం పడినా బట్వాడా చేయవలసిన ఉత్తరాలు ఆగిపోతాయి. కాబట్టి మాకు అన్నివిధాల అనుకూలమైన ఏడుగుండ్లపాడును పోస్టుగా మార్చవలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డి. వి. సుబ్బారావు,
ఏడుగుండ్లపాడు పంచాయితీసభ్యుడు.

కారెంపూడి ఆస్పత్రిలో మందుల కొరత

గుంటూరుజిల్లా పల్నాడుతాలూకా కారెంపూడిలో మూడు 35-సంవత్సరాల క్రిందట ఒక ఆస్పత్రిని జిల్లా బోర్డువారు స్థాపించారు. ఇది చుట్టు ప్రక్కల 7-8 గ్రామాలకు ఆధారమై వున్నది. ఉదయం 7½ నుండి సాయంత్రం 6 గంటలవరకు రోగులువిరామం లేకుండా వస్తారు. కాని ఆ స్పత్రిలో తగినన్ని మందులులేవు. జిల్లాబోర్డు వారు యీ సంవత్సరం రు 800 లు మందులు మాత్రమే సరఫరా చేశారు. ఈ ఆస్పత్రికి కనీసం రు 1000లు మందులు పంపాలని కోరుతున్నాను.

ఎస్. అప్పారావు.

రేడియో

గురువారం, డిసెంబరు 4

విజయవాడ

ఉదయం : 6-30 [illegible] 7-0 (తె వా), [illegible] 11-0 సమాప్తి

హైదరాబాద్ (బి)

[illegible] 6-30 [illegible] 7-0 (తె వా); 7-15 [illegible] 9-30 [illegible] 11-0 సమాప్తి

కేరళలో ఆహార పరిస్థితి

శాసనసభలో ముఖ్యమంత్రి వివరణ

[illegible]

సం.గా రెడ్డి సెషన్స్‌కోర్టు చప్రాసీల దుస్థితి

హైదరాబాద్, నవంబరు 30

[illegible] (వి ప)

వరంగల్ జిల్లాలో వేరుశనగ పంటపై అదనపుపన్ను మాఫీ

రివెన్యూమంత్రిగారి వాగ్దానం

హైదరాబాద్, నవంబరు 28

[illegible]

శ్రీనివాసరావు వర్ధంత్యుత్సవం

ఖమ్మం, నవంబరు 28

[illegible]

శ్రీ జక్కయ్య మృతి

నెల్లూరు, నవంబరు 28

[illegible]

ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాల విమర్శ

పాల్వంచ, నవంబరు 26

[illegible]

విశాఖ శ్రీకాకుళం జిల్లాల వరద బాధితుల నిధికి ఖర్గపురం సహాయం

ఖర్గపురం, నవంబరు 21

స్థానిక "ఆంధ్ర విజ్ఞాన సమితి" [illegible]

ఖర్గపురంలో చిత్రకళా ప్రదర్శనం

ఖర్గపురం, నవంబరు 21

[illegible]

పమ్మిగ్రామంలో వ్యవసాయ కార్మికుల విజయం

ఖమ్మం, నవంబరు 28

[illegible]

కమ్యూనిస్టుల వేలిముద్రలు పోలీసు అధికారిచే సేకరణ

సిద్దిపేట, నవంబరు 28

[illegible]

విశ్వనాథపల్లి

[illegible]

తొండగ్రామవ్యవసాయ కార్మికసంఘం

హైదరాబాద్, నవంబరు 30

[illegible]

తేఖలు :

నీరా సొసైటీల మూసివేతకు గురిచేసే ప్రభుత్వ ఉత్తర్వు

మహాశయా,

[illegible]

[illegible] వెంకటేశ్వర్లు,

[illegible] నీరా సొసైటీ

అధ్యక్షుడు.

ఇత్తడినాణెములు బేషరతుగా తీసుకోవాలి

[illegible]

ఎయిడెడ్ హైస్కూళ్లను కూడ వశపర్చుకోవాలి

రేపల్లె తాలూకా ఉపాధ్యాయసభ తీర్మానం

[illegible], నవంబరు 28

[illegible]

మాకుబూరు

[illegible]

సబ్ యినస్పెక్టరు డ్యూటీలో పాక్షికవైఖరి

[illegible]

తొండంగి కోన బంజరు

[illegible]

[illegible]

కార్యదర్శి.

విడవలూరు గ్రామ పంచాయితీ

[illegible]

కార్యదర్శి,

డాక్టరు, మిడ్‌వైఫ్ లేని కేశనకుర్రు ఆస్పత్రి

[illegible]

టెండరు నోటీసు

[illegible] గ్రామ పంచాయితీచే [illegible] 20-12-58 తేది సాయంత్రం 8 గంటలలోగా టెండర్లు [illegible] రూ 100 [illegible] (టెండరు డిపాజిట్టు) [illegible]

ఎస్టిమేటు రూ 5000/-

[illegible] వెంకటేశ్వరరావు,

ప్రెసిడెంటు,

గ్రామపంచాయితీ, [illegible]

ఆంధ్రప్రదేశ్ నాటికల పోటీలు

[illegible]

కోగంటి దుర్గా మల్లికార్జునరావు,

[illegible] కార్యదర్శి, [illegible]

Something... EXTRA FINE NO.1 ADLER FOUNTAIN PEN
DURABILITY
STURDY
SMOOTH WRITING
ASHOK TRADING CO. BOMBAY 10

ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రమునకు హోల్ డిస్ట్రిబ్యూటర్లు కావలెను.


గజ్జి, దురదలు, ఇతర చర్మ వ్యాధులు నివారించును
ఆయింట్‌మెంటు
పార్మస్యూటికల్ వర్క్స్ లిమిటెడ్

ప్రతివారికి ఇష్టమైనది

[illegible]

సాథేవారి ఛాకొలెట్లు

మేలైనవాటి అంతమంచివి!

సాథే బిస్కట్ & చాకొలెట్ కం లి, పూనా-2.

రాజ్యసభలో తిరిగి జెయిన్ ఉదంతం

పశ్చిమజర్మనీలో రు.19 లక్షల విలువగల ద్రవ్యం దొంగచాటున దాచినట్లు వెల్లడి

['విశాలాంధ్ర' విలేఖరి]

న్యూఢిల్లీ, డిసెంబరు 1

'టైమ్స్ ఆఫ్ ఇండియా' పత్రిక అధిపతీ, డాల్మియా అల్లుడూ అయిన శాంతిప్రసాద్ జైనుకు పశ్చిమజర్మనీలో 19 లక్షల రూపాయల విలువగల విదేశద్రవ్యం రహస్యంగా వున్నమాట నిజమే నని నేడు రాజ్యసభలో శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నకు సమాధానంగా ఆర్థికశాఖ ఉపమంత్రి అంగీకరించారు.

శ్రీ భూపేష్‌గుప్త అడిగిన మరొ ప్రశ్నకు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ సమాధానం చెపుతూ శ్రీ శాంతిప్రసాద్ జైన్‌కు అమెరికా బ్యాంకులలో కూడా కొంత డబ్బు వున్నట్లు ప్రభుత్వానికి సమాచారం అందినదనీ, దాని విషయమై దర్యాప్తు జరుపుతున్నామనీ, ప్రస్తుతానికి అంతకంటే వివరాలు తమవద్ద లేవనీ తెలియజేశారు.

విదేశాలనుండి గత అక్టోబరులో తిరిగి వచ్చినప్పుడు పాలమ్ విమానాశ్రయంలో శ్రీ శాంతిప్రసాద్ వద్ద దొరికిన పత్రాలవలన ఇవన్నీ బయట పడినాయి.

ఉభయులూ ఒకే విమానంలో అమెరికా నుండి ప్రయాణం చేస్తున్న సందర్భంలో ఈ విషయమై మీరు శాంతి ప్రసాద్ జైన్‌తో మాట్లాడారా? అని ఆర్థిక మంత్రి శ్రీ మొరార్జీ దేశాయిని శ్రీ భూపేష్‌గుప్త ప్రశ్నించారు.

ఈ ప్రశ్న అడగడంతో సభలో కొంతమంది నవ్వారు. శ్రీ మొరార్జీ కొంత కంగారు పడ్డారు.

ఈ ప్రశ్నకు శ్రీ మొరార్జీ నుండి సమాధానం రాలేదు.

మరొ ప్రశ్నకు ఆర్థికశాఖ ఉపమంత్రి శ్రీ భగత్ జవాబు చెపుతూ విదేశాల్లో ఇంత డబ్బు ఎందుకు దాచవలసి వచ్చిందో దానిని తెలుపవలసిందిగా శ్రీ జైన్‌కు నోటీసు యిచ్చామనీ, జవాబుకోసం ఎదురు చూస్తున్నామనీ తెలిపారు.

సభ్యులు అడిగిన మరి కొన్ని ఉపప్రశ్నలకు శ్రీ మొరార్జీ దేశాయి సమాధానం చెపుతూ విదేశాల్లోని వ్యాపారస్థులను సరాసరి దర్యాప్తు చేయడంవలన ఎలాటి ప్రయోజనం వుండదనీ, వారు మనకు సమాచారం ఇవ్వరని చెప్పారు. అలాగే మన దౌత్య కార్యాలయాలద్వారా కూడా సమాచారాన్ని సేకరించడం సాధ్యం కాదన్నారు.

విదేశ పర్యటనకు శ్రీ జైన్ వెళ్ళినప్పుడు ఆయనకు విదేశ మారక ద్రవ్యం ఎంత ఇవ్వబడిందన్న ప్రశ్నకు శ్రీ మొరార్జీ తరువాత విచారించి సమాధానం చెప్పగలనని జవాబు చెప్పారు.

* * *

గోయింకా కొడుకూ-కోడలూ

విదేశ ద్రవ్యమారకం నిబంధనలు ఉల్లంఘించినపుదంతం

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఆంధ్రప్రభ యజమాని శ్రీ రామనాథ్ గోయింకా కొడుకూ, కోడలూ విదేశ ద్రవ్యమారకం నిబంధనలను ఉల్లంఘించిన విషయాన్ని గురించి నేడు రాజ్యసభలో కమ్యూనిస్టు నాయకుడు శ్రీ భూపేష్ గుప్త ప్రశ్నించారు.

ఆర్థికశాఖ డిప్యూటీ మంత్రి శ్రీ భగత్ వెంటనే ఈ ప్రశ్నకు సరిగా సమాధానం చెప్పలేకపోయారు. అప్పుడు ప్రధాని నెహ్రూ వెనకనుండి ఏదో సలహాయివ్వగా శ్రీ భగత్ లేచి ఆ వ్యవహారాన్ని గురించి తమకేమీ తెలియదని చెప్పారు.

దానిపై ఇందుకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి సభవారి ముందుంచాలని శ్రీ భూపేష్‌గుప్త మంత్రిని కోరారు. (వి వి)

విళంబినామ సంవత్సరం
దాక్షిణాయనం కార్తీక మాసం
బహుళ సప్తమి ప. 3-45
మఖ రా. 7-31

వ్యవసాయ డిపార్టుమెంటులో లోటుపాట్లు

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం హెచ్చరిక

న్యూఢిల్లీ, నవంబరు 30

వ్యవసాయ డిపార్టుమెంటుల్లో వున్న లోటుపాట్లను సరిదిద్దుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాలను కేంద్రం ఒక హెచ్చరిక చేసినట్లు తెలుస్తోంది.

ఈ డిపార్టుమెంటుల అభివృద్ధికి నలాగర్ కమిటీ సిఫార్సులను అమలు జరపవలసిందిగా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వాలను కోరింది.

వ్యవసాయ డిపార్టుమెంటు ప్రతిపత్తిని పెంచవలసిన అవసరాన్ని నలాగర్ కమిటీ నొక్కి చెప్పింది.

* * *

రాష్ట్ర వాణిజ్య కార్పొరేషన్

స్థాపనకు కేరళ ప్రభుత్వ నిర్ణయం

తిరువనంతపురం, డిసెంబరు 1

రాష్ట్ర వాణిజ్య కార్పొరేషన్ స్థాపనకు కేరళ ప్రభుత్వం నిర్ణయించినదనీ, ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలను ఆమోదం కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పంపించిందని కేరళ శాసనసభ ప్రశ్నోత్తరాలలో ఆర్థికమంత్రి శ్రీ అచ్యుతమీనన్ నేడు వెల్లడిచేశారు.

రెండు లక్షల రూపాయల పెట్టుబడితో ఈ కార్పొరేషన్ స్థాపించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినదని ఆయన అన్నారు.

* * *

రాష్ట్రపతి ఇండోనేషియా పర్యటన

న్యూఢిల్లీ, నవంబరు 30

ఈ నెలలో ఇండోనేషియా, మలయాలలో రాష్ట్రపతిచేసే పర్యటనలు ఆసియా దేశాలమధ్య సంబంధాన్ని మరింత పెంచగలవని ఇక్కడ రాజకీయ వర్గాలవారు భావిస్తున్నారు.

ఇండోనేషియాలో బాండుంగ్, బోగోర్ పట్టణాలను రాష్ట్రపతి సందర్శిస్తారు.

రాష్ట్రపతి డిసెంబరు 6 నుండి 8 వరకు మలయాలోనూ, డిసెంబరు 8 నుండి 19 వరకు ఇండోనేషియాలోను పర్యటిస్తారు.

* * *

భిలాయ్‌లో మొదటి బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పరిపూర్తి

రాయపూర్, డిసెంబరు 1

సోవియట్ రష్యా సహాయంతో నిర్మించబడుతున్న భిలాయ్ ఉక్కు కర్మాగారంలో నేడు మొదటి బ్లాస్ట్‌ఫర్నేస్ కట్టడం పూర్తి అయింది. దీనికి ఆరుకోట్ల రూపాయలు ఖర్చు అయింది. వచ్చే నెలనుండి ఈ బ్లాస్ట్‌ఫర్నేస్‌లో రెండు వెయ్యిటన్నుల ముడి ఇనుము తయారవుతుంది.

* * *

ఆసియాలో టిటో పర్యటన

బెల్‌గ్రేడ్, డిసెంబరు 1

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో ఆసియాలోను, పశ్చిమాసియా ప్రాంతాలలోను పర్యటించడానికి నేడిక్కడ బయలుదేరి ఇండోనేషియా వెళ్ళారు.

నగదు ఈనాముల రద్దు బిల్లు

శాసనసభలో చర్చ

హైదరాబాద్, డిసెంబరు 1

నేడాంధ్ర శాసన సభలో నగదు ఈనాముల రద్దుబిల్లుపై చర్చ జరిగినప్పుడు ధనికులైన మన్సబ్దార్లకిచ్చే పరిహారం చాలా తక్కువగా వుండేట్లు నిర్ణయించాలని ప్రతిపక్ష సభ్యులు సూచించారు.

ఈ బిల్లు తెలంగాణాకు మాత్రమే వర్తిస్తుంది. లోగడ హైదరాబాదు ప్రభుత్వం ఇలాంటి బిల్లు తెచ్చింది కాని కొన్ని రకాల మన్సబ్దార్లకు పరిహారం ఇచ్చే శక్తి ఆ బిల్లులో లేదు దానిపై సుప్రీంకోర్టు ఆ బిల్లులోని కొన్ని అంశాలను రద్దుచేస్తూ తీర్పు ఇచ్చింది ఆ తీర్పును దృష్టిలో పెట్టుకొని యిప్పుడీబిల్లును తెచ్చారు.

రెవిన్యూమంత్రి శ్రీ వెంకటరావుగారు బిల్లును ప్రతిపాదిస్తూ ఈబిల్లుప్రకారం 58 లక్షలు పరిహారంగా మన్సబ్దార్లకు చెల్లించవలసి వుంటుందన్నారు.

సాలీనా ఈనాములకు నాలుగు రెట్లు పరిహారం వుంటుందన్నారు.

బిల్లుపై జరిగిన చర్చకు జవాబిస్తూ ఇదేమీ అసాధారణ పరిహారం కాదన్నారు. పరిహారాన్ని క్రమానుగతపద్ధతిపై యివ్వాలన్న సూచనను ఆయన తిరస్కరించారు.

బిల్లుపై శ్రీ జె ఆనందరావు, ఎల్లమందారెడ్డి, కొండయ్య, కె రామచంద్రారెడ్డి ప్రభృతులు ప్రసంగించారు.

* * *

డి. బి. ఆర్. మిల్లు నిర్వహణ

హైదరాబాద్, డిసెంబరు 1

డి బి ఆర్. మిల్లు నిర్వహణను గురించి ప్రభుత్వం విచారణ జరిపించాలని శ్రీ టి గోవిందసింగు నేడాంధ్రప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు. నిర్వహణ సరిగాలేదని తేలినట్లయితే దాన్ని ప్రభుత్వం తీసుకోవాలని ఆయన సూచించారు.

పరిపాలనా వ్యవస్థలో మూల మట్టమైన మార్పులు

కొనిరావడం తమ ధ్యేయమని కేరళ శాసనసభలో ముఖ్యమంత్రి ప్రకటన

తిరువనంతపురం, డిసెంబరు 1

పరిపాలనా వ్యవస్థలో మూలమట్టమైన మార్పులను కొనిరావలసిన అవసరమున్నదనే దృష్టితో కేరళ పరిపాలనా సంస్కరణల కమిటీవారు సమస్యలను సాకల్యంగా పరిశీలించి సిఫార్సులు చేశారు. ప్రభుత్వం ఈ కమిటీవారి దృక్పథాన్ని ఆమోదిస్తున్నదని ముఖ్యమంత్రి శ్రీ నంబూద్రిపాద్ నేడు కేరళ శాసనసభలో చెప్పారు.

పరిపాలనా సంస్కరణల సంఘం వారి నివేదికను ఆయన నేడు శాసన సభకు సమర్పిస్తూ ఆ నివేదిక సారాంశాన్ని వివరించారు.

ఈ సంఘానికి శ్రీ నంబూద్రిపాద్ అధ్యక్షులుగా వున్నారు. వీరు తమ నివేదికను మొన్న ఆగస్టులోనే ప్రభుత్వానికి సమర్పించారు.

నివేదికను సభలో ప్రవేశపెడుతూ శ్రీ నంబూద్రిపాద్ ఇలా అన్నారు:

గత పది సంవత్సరాలలోనూ మన దేశంలో ప్రధానమైన మార్పులెన్నో వచ్చాయి. మొదటిది ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యాంగాన్ని రచించి ఆమోదించడం. రెండవది భారత ప్రజానీకానికి ఒక రాజకీయ రాజ్యాంగాన్ని ఆమోదించడంతోపాటు, ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థను సిద్ధాంతరీత్యా ఆమోదించి పంచవర్ష ప్రణాళికలను తయారుచేశారు. మూడవది దేశంలో సోషలిస్టు తరహా సమాజాన్ని స్థాపించడం జాతి లక్ష్యమని నిర్ణయించడం. రాజకీయ ఆర్థిక రంగాలలో మనం ఇంతవరకు సాగించిన ఈ మార్పులకు తగినట్లు పరిపాలనా వ్యవస్థలో ఇందు కనుగుణమైన మార్పులేమీ రాలేదు. దేశంలో వచ్చిన మార్పులకు అనుగుణంగా పరిపాలనావ్యవస్థలో అవసరమైన మార్పులు తేవడం ఈ పరిపాలనా సంస్కరణ సంఘం వారి ఆశయం.

సంస్కరణలసంఘంవారి సిఫార్సులను ఆమోదించేముందు ప్రభుత్వం వాటికి రావలసిన మార్పులను చేర్పులు చేస్తుంది. అయితే ఈ సంఘం వారి దృక్పథంతో ప్రభుత్వానికి ఏకాభిప్రాయం వున్నదన్న విషయాన్ని మాత్రం స్పష్టంగా చెప్పదలుచుకొన్నాను.

ప్రజా సహకారం

కేంద్ర రాష్ట్రాల స్థాయిలో పరిపాలనను ప్రజాస్వామ్య పద్ధతిలో నడిపినంత మాత్రాన చాలదు. ప్రభుత్వ దైనందిన వ్యవహారాల్లో ప్రజా సహకారాన్ని సాధించడమే ఈ నివేదిక మూలాంశం. శిస్తువసూళ్లతో సహా విపులాధికారాలను పంచాయితీలకివ్వాలని యీ నివేదికలో సిఫార్సుచేశారు. ఎన్నికైన పంచాయితీలకూ తాలూకా జిల్లా స్థాయిలలో ఇతర సంఘాలకు ఇంత అధికారమివ్వడంతో ప్రమాదాలుండవచ్చును.

కాని ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థను అమలుజరపడంలో ప్రజా సహకారాన్ని సాధించాలనే దృష్టితో మనం సాగేటప్పుడు ఇలాంటి ప్రమాదాలు తప్పవని ప్రధాని నెహ్రూగారాయే అంటున్నారు. సంస్కరణల సంఘం వారు తమ నివేదికను తయారుచేసేటప్పుడు ఇలాటి వ్యవహారాల సమస్యను గురించి ఆలోచించారు.

ఇందులో ఏది ఎక్కువ? ప్రమాదాలా లాభాలా? అన్న విషయాన్ని ఆలోచించవలసి వచ్చిందని. కొంత ప్రమాదాలున్నా లాభాలే ఎక్కువగా వుండగలవనే నమ్మకం మాకున్నది. ఏదో అసాధ్యమైన ఆదర్శాలను ఎదుర్కొంటున్న దృష్టిలో ప్రణాళికాబద్ధ ఆర్థిక వ్యవస్థకు ప్రజా సహకారాన్ని పొందాలనే సిద్ధాంతాన్ని మాత్రం తిరస్కరించరాదని సభవారికి విజ్ఞప్తి చేస్తున్నాను అని శ్రీ నంబూద్రిపాద్ అన్నారు.

నివేదికపై చర్చను కాంగ్రెసు పార్టీ ఉపనాయకుడు శ్రీ ఉమర్ కోయ ప్రారంభించారు.

పరిపాలనా యంత్రాంగంలో, ముఖ్యంగా కేరళ పరిపాలనా యంత్రాంగంలో సంస్కరణలు తేవలసిన అవసరమున్నదని ఆయన అంగీకరించారు. ప్రజా సహకారాన్ని పొందాలన్న సూత్రాన్ని కూడా అంగీకరించారు. అయితే సామాన్య పరిపాలనలో గందరగోళం కలిగించే అన్ని అధికారాలను పంచాయితీలకివ్వరాదన్నారు.

శిస్తు వసూళ్లు, ప్రాథమిక విద్య, ఆరోగ్యం పంచాయితీల కప్పచెప్పడం మంచిది కాదన్నారు.

శ్రీ కె ఆర్ నారాయణన్ (కాం) వెనుకబడిన జాతులవారు రాష్ట్ర జనాభాలో 48 శాతం వున్నారనీ, యీ నిష్పత్తిలోనే వారికి ఉద్యోగాలను కేటాయించాలని అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం 40 శాతం మాత్రమే వారికి కేటాయించిందన్నారు. పంచాయితీ అధ్యక్షుణ్ణి నేరుగా ప్రజలే ఎన్నుకోవాలని ఆయన సూచించారు.

శ్రీ ఎ నారాయణ కురుప్ (ప్ర. సో.) వెనుకబడిన జాతులకు ఉద్యోగాలు ప్రత్యేకించవలసిన అవసరం వున్నమాట నిజమేకాని, ఒకసారి వెనుకబడిన జాతుల పట్టికలో చేరిన కులంవారు ఎల్లప్పటికీ వెనుకబడే వుంటారని భావించడం మాత్రం తగదన్నారు.

శ్రీ ఇ. గోపాలకృష్ణ మీనన్ (కమ్యూ) చిరకాలంగా ఎదురుచూస్తున్న ఈ సంస్కరణలను కొనితెచ్చిన ప్రభుత్వాన్ని అభినందించారు. పరిపాలనా వ్యవస్థలో తమకు కూడా భాగం వున్నదనే భావాన్ని ప్రజల్లో కలిగించడం అవసరమన్నారు. పంచాయితీలకు ఎక్కువ అధికారాలివ్వడం అవసరమన్నారు.

శ్రీ హసనకోయ (ముస్లింలీగు) పంచాయితీలకెంతవరకు అర్హత వుందో అంతవరకే అధికారాలివ్వాలన్నారు. పంచాయితీలకు ఉద్యోగాలిచ్చే అధికారాలుంటే పార్టీ అభిమానాలు పనిచేసే ప్రమాదం వుందన్నారు.

శ్రీ జోసఫ్‌చెరియాన్ (ప్ర. సో.) ఆర్థికంగా వెనుకబడినవారినే వెనుకబడినవారుగా పరిగణించాలి కాని కులాలరీత్యా పరిగణించరాదన్న సూత్రానికి మార్గం వెలిబుచ్చారు. పంచాయితీలకు ఒక్క న్యాయవిచారణాధికారం తప్ప మిగతా అన్ని అధికారాలూ ఇవ్వాలన్నారు. పంచాయితీ అధ్యక్షుణ్ణి నేరుగా ప్రజలే ఎన్నుకోవాలన్నారు.

శ్రీ ప్రకాశం (కమ్యూ) ఎన్నికైన జిల్లాసమితులకు సంపూర్ణాధికారాలు అందడం అవసరమన్నారు.

శ్రీ పి. హెచ్ కె నాదర్ (ఇండిపెండెంటు) జిల్లా సమితులకు జిల్లా అధికారులపై అజమాయిషీచేసే అధికారం వుండడం అవసరమన్నారు.

శ్రీ ఆర్. రాఘవమీనన్ (కాం) రెవిన్యూబోర్డును రద్దు చేయడాన్ని వ్యతిరేకించారు.

పి. ఆర్. కురుప్ (ప్ర. సో.) నివేదికలో పంచాయితీలపైగల సిఫార్సులన్నింటికీ ఆమోదం తెలిపారు. ఆయన ప్రసంగం ముగియగానే సభ వాయిదాపడింది.

పరిపాలన సంస్కరణలపై గవర్నరు అభిప్రాయం

తిరువనంతపురం, డిసెంబరు 1

ఇటీవల కొత్త ఢిల్లీ మహాసభలో గవర్నరు ప్రసంగిస్తూ పరిపాలనా సంస్కరణల సంఘం నివేదికపట్ల భిన్నాభిప్రాయం ప్రకటించారా అని శ్రీ ఎ. థాణ్ణి అనే కాంగ్రెసు సభ్యుడు నేడు కేరళ శాసనసభలో వేసిన ప్రశ్నకు ముఖ్యమంత్రి గవర్నరు అలాంటిదేమీ ప్రకటించలేదని చెప్పారు.

ఈ నివేదికలోని కొన్ని అంశాలను సంఘం ఆమోదించవచ్చునని గవర్నరు చెప్పారు. మరికొన్నింటిని జాగ్రత్తగా పరిశీలించవలసి వుందన్నారు అని శ్రీ నంబూద్రిపాద్ చెప్పారు.

పంచాయితీలకు విపులాధికారాలివ్వరాదని గవర్నరు చెప్పారా? అని ప్రశ్నించగా ప్రస్తుత స్థితిలో పంచాయితీలకు శిస్తు వసూలు బాధ్యత అప్పగించడంవల్ల కొన్ని ఇబ్బందులు రావచ్చునని ఆయన అనుమానం వెలిబుచ్చినట్లు ముఖ్యమంత్రి చెప్పారు.

ఈ నివేదికపై అనేకులు అనేక అభిప్రాయాలు వెలిబుచ్చారనీ, అన్నింటినీ పరిశీలిస్తున్నామనీ ఆయన అన్నారు.

ఒక ప్రశ్నకు కార్మికమంత్రి సమాధానమిస్తూ ఒక పరిశ్రమకు ఒకే కార్మికసంఘం వుండాలనేది తమ ఆశయమనీ, ఇందుకు తగినవైన బిల్లు తెస్తున్నామనీ చెప్పారు.

మరో ప్రశ్నకు సమాధానమిస్తూ రోడ్డు రవాణాను జాతీయం చేయాలనే ఆలోచన వున్నదనీ, దాన్నిప్పుడు ఆర్థికశాఖవారు పరిశీలిస్తున్నారనీ అన్నారు.

* * *

ఫిల్ము ప్రదర్శకుల మెమొరాండం

విజయవాడ, డిసెంబరు 2

కేంద్రసమాచార శాఖ మంత్రి శ్రీ కేస్కర్‌ను నేడు ఆంధ్ర ఫిలిం ప్రదర్శకుల తరఫున శ్రీ జి రామారావు, బి సత్యనారాయణ, డి సత్యనారాయణ, కె. సుబ్బరామయ్యగార్లు కలుసుకొని మూడిఫిల్ము కోటా పద్ధతిపై ఒక మెమొరాండం సమర్పించారు.

మెమొరాండానికి మంత్రి సమాధానమిస్తూ మూడిఫిల్ము కంపెనీ పద్ధతిని పునరాలోచించడానికి ప్రయత్నిస్తామన్నారు. పరిశ్రమ ప్రతినిధిని సెన్సారుబోర్డులోకి తీసుకోవడానికి పరిశీలిస్తున్నామన్నారు.

తెలుగు ఫిల్ములకు ప్రత్యేక కోటా ఇవ్వకపోతే వాటికి నష్టం వస్తుందనే మాట నిజమేనని అంగీకరించారు.

రిటైరైన ప్రభుత్వోద్యోగులు ప్రైవేటు వ్యాపార కంపెనీల్లో చేరి సాగిస్తున్న ఘోరాలు

—లోక్‌సభలో ప్రశ్నలు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

రైల్వేబోర్డు అధ్యక్షుడుగా వున్న ఒక పెద్దమనిషి ప్రభుత్వ సర్వీసు నుండి విరమించిన వెంటనే ఒక బ్రిటిష్ కంపెనీలో ఉద్యోగిగా చేరి కొన్ని లక్షల రూపాయల విలువగల కాంట్రాక్టులను రైల్వేబోర్డు చేత ఆ కంపెనీకి ఇప్పించిన విషయాన్ని గురించి నేడు లోక్‌సభలో కాంగ్రెసు సభ్యుడు శ్రీ వి. సి శుక్లా ప్రశ్నించారు.

దానిపై నేడు సభలో పెద్దగలాటా ఏర్పడింది. ఈ విషయమై నాలుగు వైపులనుండి సభ్యులు లేచి ప్రశ్నల వర్షాన్ని కురిపించారు.

రైల్వేమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ సమాధానం చెబుతూ రైల్వేబోర్డు మాజీఅధ్యక్షుడు ఆ కంపెనీలో చేరినందువల్లనే ఆ కంపెనీకి కాంట్రాక్టులు యివ్వబడ్డాయన్న వాదనను తాను అంగీకరించలేనన్నారు.

1947 నుండి రైల్వేబోర్డు అధ్యక్షులుగానూ, సభ్యులుగానూ వుండి ఆ తరువాత ప్రయివేటు కంపెనీలలో ఉద్యోగులుగా చేరినవారి జాబితాను త్వరలో సభవారికి సమర్పించడానికి రైల్వేమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ శ్రీ ఫిరోజ్ గాంధీ కోర్కెపై అంగీకరించారు.

ప్రభుత్వ అధికారులు రిటైర్ అయిన వెంటనే ప్రయివేటు వ్యాపార సంస్థలలో చేరవచ్చునా అన్న సమస్యపై చర్చకు అవకాశం యివ్వాలన్న అనేక పక్షాల సభ్యుల డిమాండుకు స్పీకర్ శ్రీ అనంతశయనం అయ్యంగారు అంగీకరించారు. ఈ చర్చకు గంటా గంటన్నర కాలాన్ని కేటాయించడానికి ఆయన ఒప్పుకొన్నారు.

మొన్నటివరకు పాకిస్తాన్‌లో భారత హైకమిషనర్‌గా వున్న శ్రీ సి సి. దేశాయి తన పదవిని విరమించిన వెనువెంటనే బిర్లా కంపెనీలో నెలకు ఏడువేల రూపాయల జీతంపై చేరిన విషయాన్ని గురించి లాబీవర్గాల్లో వ్యాఖ్యానించుకుంటున్నారు. (వి. వి.)

స్పెషల్ ఆఫీసర్ల పదవి

(1వ పేజీ తరువాయి)

సమాధానంయిస్తూ జిల్లా బోర్డులను రద్దు చేసే బిల్లు ఈ సమావేశంలోనే చర్చకు రావచ్చునన్నారు. జిల్లా పరిషత్తులను ఏర్పరచడంలో వచ్చే కొన్ని సాధక బాధకాల దృష్ట్యా జిల్లా బోర్డు స్పెషల్ ఆఫీసర్ల పదవీకాల పరిమితిని 1959 డిసెంబరు వరకు పొడిగిస్తున్నామన్నారు.

1959 ఏప్రిల్ వరకు స్పెషల్ ఆఫీసర్ల పదవీకాలాన్ని పొడిగించాలని ఒక సవరణ, 1959 జూన్ వరకు పొడిగించాలని మరో సవరణ ప్రతిపాదించగా వీగిపోయాయి. బిల్లును సభవారు ఆమోదించారు.

ఆ తరువాత సభవారు తెలంగాణాలో నగదు గ్రాంటుల రద్దు, నష్టపరిహారం గురించిన బిల్లుపై చర్చ ప్రారంభించారు.

ఇప్పటికి ఏడుసార్లుగా జిల్లాబోర్డు ప్రత్యేకాధికారుల పదవీ పరిమితిని పొడిగిస్తూ ఇప్పుడు తాజాగా తెచ్చిన బిల్లుపై చర్చ సందర్భంలో ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు జోక్యం చేసుకొని జిల్లా పరిషత్తుల బిల్లు సెలక్టు కమిటీ పరిశీలనలోనే ఎప్పుడువస్తుందో ఎప్పుడు శాసనసభలో ప్రవేశపెడతామో నిర్దిష్టంగా చెప్పజాలమన్నారు.

ఆ బిల్లును ఈ సమావేశంలోనే ప్రతిపాదించి సంయుక్త సిఫార్సుల సంఘానికి పంపుతామన్నారు. అయితే దాన్ని బడ్జెట్ సమావేశంలోనైనా చర్చకు పెట్టడానికి వీలుంటుందో లేదో చెప్పజాలమన్నారు. అందువల్ల ప్రత్యేకాధికారుల పదవీ పరిమితిని వచ్చే ఏప్రిల్‌దాకా పొడిగిస్తే చాలదు. కనుక ప్రతిపక్షంవారు అపరిమితంగా కోతపెట్టవద్దని ఆయన విజ్ఞప్తిచేశారు.

బహుశా ఈబిల్లు వచ్చేసంవత్సరం జూన్ సమావేశంలో చర్చకురావచ్చు.

* * *

పంజాబు సుబా మహాసభ మాస్టర్ తారాసింగ్ అధ్యక్షతను జరిగింది

చెన్నారెడ్డి వర్గం విమర్శ

(1వ పేజీ తరువాయి)

స్థానిక సంస్థలకు ఏళ్ల తరబడి ఎన్నికలు జరపలేదు. స్థానిక సంస్థలలో ప్రభుత్వ ప్రమేయం జాస్తి అయింది. ప్రజాస్వామ్యం హాస్యాస్పదమయింది. నిబంధనలు ఇష్టాయిష్టాలను ఆధారం చేసుకొని వ్యవహరించడం తప్పనిసరి అయింది. లేకుంటే ఆ సంస్థలను రద్దు చేస్తున్నారు. తమ వర్గానికి అనువుగా ఉండేటందుకు సహకార సంస్థలను కూడా ఇలాగే ఉపయోగిస్తున్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామిక సంస్థల ప్రతిపత్తి ఇలా మారిపోయింది.

శాంతిభద్రతల స్థితికూడా ఇంతే. పార్టీలు యథేచ్ఛగా సాగుతున్నాయి. పోలీసుశాఖలో, న్యాయశాఖలో ప్రభుత్వంవారి ప్రమేయం పెరిగిపోయింది.

గత రెండేళ్లుగా పెరుగుతున్న పన్నులు, పెరుగుతున్న ధరలు, భరించరానివైనాయి. అవినీతి, అసామర్థ్యాలు అక్రమ ప్రమేయాలు పెచ్చుపెరిగినాయి. ఈ స్థితిని ఆపకపోతే అదుపు తప్పిపోయే ప్రమాదం వున్నది.”

* * *

సంగీతాన్ని ప్రోత్సహించాలి

విజయవాడ, డిసెంబరు 1

“సంగీతం మర్రిచెట్టులాంటిది దాని శాఖోపశాఖలైన పదసంగీతం, శాస్త్రీయ సంగీతం అన్నీ అభివృద్ధి చెందవలసిందే” అని స్థానిక విద్యార్థి జ్ఞాన సమాజంవారు సమర్పించిన సన్మాన పత్రానికి సమాధానం చెబుతూ కేంద్రసమాచారశాఖమంత్రి శ్రీ బి. వి. కేస్కర్ నేడిక్కడ అన్నారు. సమాజం తరఫున అధ్యక్షులు శ్రీ యద్దనపూడి రామబ్రహ్మంగారు డాక్టరు కేస్కరుకు సన్మానపత్రం సమర్పించారు.

తర్వాత అక్కడే జరిగిన ఆయుర్వేద వైద్యుల సభలో కూడా శ్రీ కేస్కర్ ప్రసంగించారు.

శ్రీ కేస్కర్ నేడిక్కడ స్థానిక రేడియో కేంద్రం, స్టుడియోలు ఫీల్డు డివిజన్ కార్యాలయాలను సందర్శించారు. రాత్రికి తిరిగి ఢిల్లీ వెళ్ళారు.

వైస్‌ఛాన్సలర్లకు పార్లమెంటు సభ్యత్వ అర్హత రద్దు

న్యూఢిల్లీ, డిసెంబరు 1

ఇకముందు యూనివర్సిటీ వైస్‌ఛాన్సలర్లు పార్లమెంటు సభ్యులుగా వుండటానికి వీలులేదు. పార్లమెంటు (అనర్హతల నివారణ) బిల్లుకు ప్రతిపాదించబడిన అధికార సవరణను లోక్‌సభ ఈరోజే ఆమోదించటంతో వైస్‌ఛాన్సలర్లు పార్లమెంటు సభ్యులుగా అయ్యే అవకాశం రద్దయిపోయింది.

ప్రస్తుతమున్న పార్లమెంటు సభ్యులకు కొత్త అనర్హతలను తెచ్చిన ఈ బిల్లు శాసనమైన తర్వాత ఆరు నెలల దాకా వర్తింపచేయరాదని కోరుతూ కాంగ్రెసుసభ్యులు శ్రీమతి సుచేతకృపలానీ, జగన్నాథరావుగార్లు ప్రతిపాదించిన సవరణను లోక్‌సభ ఆమోదించింది.

ప్రభుత్వ సంస్థలతో సంబంధం కలవారికి పార్లమెంటు సభ్యులు కాగల అవకాశం లేకుండా చేయాలని కొందరు సభ్యులు చేసిన సూచనకు సమాధానంగా శ్రీ ఏ. కె. సేన్ ప్రభుత్వ సంస్థల నిర్వహణలో పార్లమెంటు సభ్యులు పాల్గొనరాదనటం అసంబద్ధమనీ, జాతీయాభివృద్ధికి సంబంధించిన వివిధ కార్యకలాపాలలో పార్లమెంటు సభ్యులు పాల్గొనకపోతే ప్రభుత్వకృషి పూర్తిగా కుంటుపడుతుందని ఆయన అన్నారు.

ప్రభుత్వ బాధ్యతల నిర్వహణలో పార్లమెంటు సభ్యులు పాల్గొనడానికి ఈ బిల్లులోని నిబంధనలు ఏవైనా ఆటంకంగా వున్నపక్షంలో, వాటిని సవరించడానికి తాను సంసిద్ధుడనని ఆయన చెప్పారు.

చెన్నారెడ్డివర్గం నిర్ణయంపై శ్రీ అల్లూరి వ్యాఖ్య

['విశాలాంధ్ర' విలేఖరి]

హైదరాబాదు, డిసెంబరు 2

ఇటీవల డాక్టరు చెన్నారెడ్డిగారు, ఆయన అనుయాయులు జరిపిన సమావేశం నిబంధనలకు విరుద్ధం, అక్రమం, క్రమశిక్షణకు విరుద్ధం అని అఖిలభారత కాంగ్రెసు ప్రధాన కార్యదర్శి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజుగారు నేడిక్కడ పత్రికలవారితో ప్రసంగిస్తూ వ్యాఖ్యానించారు.

విభిన్న ఆలోచనా ధోరణులుగలవారు వివిధ సమస్యలను సంస్థలోనే చర్చించడానికి అవకాశం వుందన్నారు.

కాంగ్రెసును విడిచిపెట్టే యోచన లేనివారు ఈ విషయాన్ని గురించి ఆలోచించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.

ఆంధ్ర కాంగ్రెసు అధ్యక్షుడుగా నీలం సంజీవరెడ్డిగారిని ఎన్నుకోవడానికి ముందు చెన్నారెడ్డి వర్గం నుంచి ఒకరిని అధ్యక్ష స్థానానికి ఎంపికచేయమని శ్రీ ఢేబర్ తనతో చెప్పారన్న దానిలో సత్యం ఏమాత్రమూ లేదన్నారు.

సభ్యత్వఫారాలు యివ్వలేదన్న ఆరోపణ నిజమైతే ఏ. ఐ. సి. సి. ఆ విషయమై విచారణ జరుపుతున్నదన్నారు. చెన్నారెడ్డిగారి వర్గంవారు సభ్యత్వం చేర్పిస్తామంటే సంతోషంతో ఎన్నియైనా ఫారాలను వారికి తాను సరఫరా చేస్తానన్నారు.

ముఖాముఖీ చర్చలకోసం ఢిల్లీ రావలసిందని తనకు వర్తమానం వచ్చినట్లు చెన్నారెడ్డిగారు చేసిన ప్రకటన, ఈ విషయంలో మధ్యవర్తిత్వానికి ఎవరూ ప్రయత్నించడంలేదని సంజీవరెడ్డిగారు చేసిన ప్రకటన శ్రీ సత్యనారాయణరాజుగారి దృష్టికి కొనిరాగా ఈ విషయాన్ని పార్లమెంటరీబోర్డువారాలోచిస్తున్నారని ఆయన చెప్పారు.

భూసంస్కరణల విషయంలో ప్రణాళికా సంఘంవారి అభిప్రాయాలతో ఎ ఐ సి సి పూర్తిగా ఏకీభవిస్తున్నదనీ, ప్రస్తుత కమతాలకు గరిష్ట పరిమితి విధించరాదనే వాదంతో ఏకీభవించడంలేదనీ ఆయన చెప్పారు.

ఈ విషయంలో ఏ. ఐ. సి. సి. ఉపసంఘంవారు ఒక నివేదికను తయారుచేసి ఆ నివేదికను ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులకు, ముఖ్యమంత్రులకు పంపారని ఆయన వెల్లడించారు. ఈ ఉపసంఘంవారు ఈనెల 11, 18 తేదీలలో సమావేశమై తమ నిర్ణయాలకు తుదిరూపం ఇస్తారన్నారు. కాంగ్రెసు కార్యవర్గం కూడా ఈనెల 14, 15 తేదీల్లో సమావేశమై కాంగ్రెసులో ప్రతిపాదించే తీర్మానాన్ని తయారుచేస్తుందని చెప్పారు.

* * *

హైవేస్ శాఖలో ధనం దుబారా

హైదరాబాద్, డిసెంబరు 1

ఆర్థిక సంవత్సరం ముగియనున్న సమయంలో అధికారులు హడావుడిగా ఖర్చుపెట్టడంవల్ల హైవేస్ శాఖలో 26170 రూపాయలు దుబారా జరిగింది.

ఈ శాఖవారు 1954 లో 26 బిటుమెన్ బాయిలర్లను కొనడానికి 12 కోటేషన్ల పద్ధతితో టెండర్లను పిలిచారు.

వ్యవధి లేకపోవడంవల్ల అన్ని బాయిలర్లను ఒకే టెండరుదారు సరఫరా చేయడం సాధ్యం కాకపోవడంవల్ల అనేక టెండర్లను అంగీకరించారు. అన్నింటికన్న తక్కువ టెండరు బాయిలరుకు 2875 రూపాయలు. అన్నింటికన్న ఎక్కువ టెండరు బాయిలరుకు 3875 రూపాయలు. ఈ విధంగా చెల్లించిన అదనపు ఖర్చు లెక్క చేస్తే 11495 రూపాయలు తేలింది.

ఈ హడావుడిలో బాయిలర్లను పరీక్షించడంగాని, గ్యారంటీ తీసుకోవడంగాని చేయలేదు. ఫలితంగా 26170 రూపాయల విలువగల కొన్ని బాయిలర్లు చెడిపోయాయని తేలింది.

సంపాదకవర్గం: మోటూరు హనుమంతరావు (అధ్యక్షుడు), కొల్లిగడ్డ రాజగోపాలరావు, ఏటుకూరు బలరామమూర్తి: విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరఫున ఎడిటర్, ప్రింటర్ అండ్ పబ్లిషర్, కొల్లిగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ